ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 30

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం! వారం వారం తప్పక చదవండి.

వెల: 60 పైసలు

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephones : 74212, 74343

సంపుటి 16
సంచిక 77

విజయవాడ, సెప్టెంబరు 17, 1975 బుధవారం

6 పేజీలు
25 పైసలు

121884

ఆస్పత్రి పారిశుధ్యంలో డాక్టర్ల శ్రమదానం

నాసిక్, సెప్టెంబర్ 16—వారానికి ఒక పర్యాయం ఆస్పత్రి లోని వార్డులను, ఆవరణను శుభ్రం చేయడానికి నాసిక్ సివిల్ హాస్పిటల్‌లోని ఉద్యోగులు నిర్ణయించారు. సివిల్ సర్జన్, డాక్టర్లు, నర్సులు కూడా ఈ పారిశుధ్య కార్యాలయంలో పాల్గొంటారు.

హాస్పిటల్ పారిశుధ్య కార్యక్రమానికి శ్రమదానం చేయడంలో సివిల్ సర్జన్ శ్రీ బాలచంద్ర కడచిన శుక్రవారంనాడు పాల్గొనడంతో ఈ ఉద్యమం మొదలైంది

పప్పు ధాన్యాలు, చింతపండు, వంటనూనెల సేకరణ, పంపిణీకి పథకాలు

పౌరసరఫరాలసంస్థచేపట్టాలని 20సూత్రాల అమలుకురాష్ట్రకమిటీసూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 16— పప్పు ధాన్యాలు, చింతపండు, వంటనూనెలు సేకరించి, పంపిణీ చేయడానికి రాష్ట్ర స్థాయి సివిల్ సప్లైస్ కార్పొరేషన్ పథకాలను రూపొందించి, అమలుజరపాలని, 20 సూత్రాల కార్యక్రమం అమలుకై ఏర్పాటైన రాష్ట్ర స్థాయి కమిటీ ప్రథమ సమావేశం నేడిక్కడ అభిప్రాయపడినది.

ప్రభుత్వ పంపిణీ యంత్రాంగం ప్రస్తుతం బియ్యం, గోధుమ, గోధుమ నుంచి తయారుచేసే పదార్థాలనుమాత్రమే పంపిణీచేస్తున్నది.

నేటి సమావేశానికి రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహించారు. మంత్రులు శ్రీయుతులు వి. రంగారెడి, కె. రాజమల్లు, వి. సి. సి. అధ్యక్షులు శ్రీ వి. వెంకటనారాయణ, కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, పార్లమెంటు సభ్యులు శ్రీ వి. బి. రాజు, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, శ్రీమతి రాధాబాయ్, సర్వోదయ నాయకుడు శ్రీ ప్రభాకర్‌జీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్, ప్రభుత్వ కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరయినారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గైకొన్న చర్యల దృష్ట్యా 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాల పురోగతిని ఈ సమావేశం సమీక్షించింది.

నిత్యావసరవస్తువుల సేకరణ,పంపిణీ విషయంలో కమిటీ హర్షాన్ని వ్యక్తం చేసినది. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం 7 లక్షల 12 వేల టన్నులు సేకరించగా ఈ సంవత్సరం 8 లక్షల 70 వేల టన్నులు సేకరించింది.

సామాన్య ప్రజలు ఉపయోగించే పదార్థాల సేకరణను సివిల్ సప్లయిస్ కమిషన్ చేపట్టాలని అభిప్రాయపడుతూ చింతపండు, వంటనూనెలు, పప్పుధాన్యాలను సేకరించే కార్యక్రమాన్ని రూపొందించాలని సమావేశం కోరింది.

చౌకదుకాణాలు చిల్లరగా సరకులు అమ్మే దుకాణాలు ఏ విధంగా పనిచేస్తున్నది, పర్యవేక్షించే కృషితో ప్రజలకు సంబంధం వుండే సముచితమయిన ఏర్పాట్లు అవసరం అని కూడా యీకమిటీ అభిప్రాయపడింది.

సూపర్‌బజార్ల పాత్రను కూడా సంపర్కంగా కమిటీ సమీక్షించి పండులు సత్ఫలాలను రాష్ట్రంలోని సూపర్‌బజార్ల ద్వారా పంపిణీ చేయించే సమస్యను పరిశీలించింది.

ఈ అంశం గురించి ఇంకా కొంత పరిశీలన జరపాలని కమిటీ నిర్ణయించింది.

అన్ని పారిశ్రామిక సంస్థలలోను పలాహార విక్రయశాలలను నెలకొల్పాలని, ఫ్యాక్టరీలలో కార్మికులకు నిత్యావసర వస్తువులు చౌకధరలకు సప్లయి చేసే ఏర్పాట్లు జరిపించాలని కమిటీ అభిప్రాయపడింది. విద్యాసంస్థలకు అనుబంధంగా వున్న హాస్టళ్ళకు నిత్యావసర వస్తువులు చౌకధరలకు సరఫరాచేయడం కొనసాగుతున్నదని సమావేశానికి తెలియజేశారు.

కమతాల పరిమితి చట్టాన్ని అమలు పరిచే కృషి ఎంత జరిగినది కమిటీ సమీక్షించి, నాలుగు లక్షలకుపైగా దాఖలయిన డిక్లరేషన్లను, ప్రత్యేకంగా నియుక్తులైన అధికారులు సరిచూసేపని జరుగుతున్నదని గుర్తించింది.

మిగులు భూములను అర్హులయిన వ్యక్తులకు 1976 జనవరినాటికి పంపిణీ చేయాలని కమిటీ అభిప్రాయపడింది.

భూములు లేని పేదలకు ప్రభుత్వ బంజర్లను పంపిణీచేసే ప్రత్యేక కృషి జరుగుతున్నది కనుక 1976 మార్చి అంతకు 10 కోట్లరూపాయల ఖర్చులో, మూడు లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలిగేట్టు నివేశన స్థలాలను సేకరించడం సాధ్యపడుతుందని కమిటీ గుర్తించింది.

గ్రామాలలోని పేదలకు పరపతి లభించే శాశ్వత ఏర్పాట్లు చేయడం అవసరం అని కమిటీ అభిప్రాయపడింది. అందరికి సభ్యత్వం లభించే పద్ధతిలో గ్రామీణ సహకార పరపతి రంగాన్ని పటిష్టంచేసే చర్యలు సత్వరం జరగడం అవసరం అని కమిటీ అభిప్రాయపడింది.

ఈ కమిటీ వచ్చేవారి ఒకనెల తర్వాత సమావేశం అవుతుంది. సమగ్రమయిన గ్రామీణ పరపతి పథకాన్ని ఆ సమావేశంలో కమిటీ పరిశీలిస్తుంది.

"ఈ సంవత్సరం దసరా మామూళ్ళ వత్తిడి కూడా అంతగా వుండదనుకుంటా!"

ఇంజక్షన్లకు స్వస్తి చెప్పే నూతన చికిత్సా విధాన.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16— చేదు మాత్రలు, నొప్పికలిగించే ఇంజక్షన్ల అవసరం లేకుండా వ్యాధులను నయంచేసే అపూర్వమైన చికిత్సా విధానాన్ని రూపొందించడానికి అమెరికా, బ్రిటన్లలోని పరిశోధకులు కృషి చేస్తున్నారు.

శరీరంలోని ఏ భాగంపై ఈ మందు ప్రయోగించాలో నిర్ణయించిన అనంతరం ఇతర భాగాలపై పనిచేయకుండా సరిగా అక్కడికే ఈ మందును చేరవేసే ప్రక్రియలను వీరు రూపొందిస్తున్నారు.

వీరు రూపొందిస్తున్న ఒక చికిత్సా ప్రక్రియ ప్రకారం వాడవలసిన మందులకు జిడ్డుగా ఉండే అతి సూక్ష్మమైన గొట్టాలుగా రూపొందించి, బోదిత క్షీరణిని ప్రయోగించినట్లు శరీరంలో అవసరమైన భాగానికి చేరే విధంగా ప్రయోగిస్తారు. గమ్యానికి చేరేముందు ఈ గొట్టాలు రక్తంలో కలవడంకాని, దానిని ప్రభావితం చేయడంకాని జరగదు.

వివిధ భాగాలపై పనిచేయడానికి ఉద్దేశించిన వేర్వేరు మందులను కూడా మిశ్రమ గొట్టాలుగా రూపొందించి వాడితే ఏమందు ఎక్కడకు చేరాలో అక్కడకు చేరే ఏర్పాటు కూడా ఉండగలదని తెలుస్తున్నది.

మందు ఎక్కడ అవసరమో అక్కడే ప్రయోగించే ఏర్పాటుఫలితంగా ఇతర భాగాలపై పనిచేసి, కొత్తబాధలు తలఎత్తే అవకాశం తొలగిపోతుంది. పైగా మందు అవసరం లేని భాగాలకు చేరడం ద్వారా వృథాకాకుండ కనుక అతి తక్కువ డోసుతోనే వ్యాధి నివారణ సాధ్యమవుతుంది.

మధ్యరకం వరిధాన్యానికి 76, ముతకరకాలకు 74రూపాయలులెవీధర

ఆంధ్రప్రదేశ్‌కు 10 లక్షల టన్నుల బియ్యం సేకరణ లక్ష్యంగా కమిషన్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16— వరి ధాన్య సేకరణదారులుగా, మధ్యరకాలకు క్వింటాల్‌కు 76 రూపాయలు, "పరిమల్" రకానికి 80, "బస్మతి" రకానికి క్వింటాల్‌కు 85 రూపాయల వంతున నిర్ణయించాలని వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ ప్రభుత్వానికి సిఫారసుచేసినట్టు తెలుస్తున్నది.

ముతక ధాన్యానికి, తదితర ముతక ధాన్యాలకు గత సీజన్‌లో నిర్ణయించిన ధర క్వింటాల్‌కు 74 రూపాయల వంతునే నిర్ణయించాలని సిఫారసుచేసినట్టు తెలుస్తున్నది.

గత సంవత్సరం ఖరీఫ్ పంటకాలంలో ధాన్యం సేకరణ లక్ష్యం 41 లక్షల టన్నులు కాగా,తరువాత ఆ లక్ష్యం51లక్షల టన్నులుగా కమిషన్‌కు నిర్ణయించింది. 1974-75 ఖరీఫ్ సీజన్‌లో వాస్తవంగా సేకరించింది 30 లక్షల టన్నులు.

వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ చర్చలు జరిపిన తదుపరి రైతులకు చెల్లించే ప్రాధాన్య సేకరణ ధరలపై కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం గైకొంటుంది.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఈ చర్చలను నేడు ప్రారంభించారు. ధరలపై నిర్ణయాన్ని ఈ నెలాఖరులోగా ప్రభుత్వం ప్రకటిస్తుంది.

సేకరించ తలపెట్టిన 53 లక్షల టన్నులలో ఆంధ్రప్రదేశ్, పంజాబ్ చెరి 10 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని కమిషన్ సూచించింది. మిగిలిన రాష్ట్రాలకు సూచించిన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నాయి:తమిళనాడు అరులక్షలటన్నులు, ఉత్తరప్రదేశ్ ఐదున్నర లక్షల టన్నులు, పశ్చిమ బెంగాల్ నాలుగు లక్షలటన్నులు, హర్యానా, మధ్యప్రదేశ్ చెరి మూడున్నర లక్షల టన్నులు.

బియ్యం సేకరించే సందర్భాలలో కేంద్ర నిల్వలకు సరఫరాచేసే బియ్యానికి ధర నిర్ణయించడంలో, ధాన్యాన్ని మరపట్టడంవంటి ఖర్చులను లెక్కలోకి తీసుకోవాలన్న మిగులురాష్ట్రాల అభ్యర్థనను కమిషన్ అంగీకరించినట్టు తెలుస్తున్నది. అందుచేత బియ్యం సేకరణ ధర రాష్ట్రాలకు వేర్వేరుగా వుంటుంది. గత సంవత్సరం మధ్యరకం బియ్యం సేకరణ ధర క్వింటాల్‌కు 126 రూపాయలు.

మూసీలో యూకలిప్టస్ చెట్లునాటే కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబరు 16— నగరంలో దోమల బాధ నివారణకు మూసీనది, అశోకనగర్ వాగులో పెద్ద ఎత్తున యూకలిప్టస్ చెట్లను నాటే కార్యక్రమం చేపట్టాలని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది.

స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎస్. లూథర్ ఈ విషయాన్ని నిన్న ఇక్కడ తెలియజేశారు. మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ వల్లా సుబ్బారాయుడు ఇటీవల కురిసిన భారీవర్షాలవల్ల దెబ్బతిన్న పల్లపు ప్రాంతాలను సందర్శించిన సమయంలో శ్రీ లూథర్ ఈ విషయం వెల్లడించారు.

ఇంటింటికి మందుకొట్టే కార్యక్రమం జంట నగరాలలోని అన్ని ప్రాంతాలలోను దశలవారీగా అమలు జరుపుతామని ఆయన చెప్పారు. ఇంతవరకు 54 వేల ఇళ్ళలో మందు చల్లినట్టు ఆయన తెలియజేశారు.

జపాన్‌రాజ సౌధాలపై బాంబుదాడులు

చక్రవర్తి అమెరికా పర్యటనకు నిరసనగా చర్య

టోక్యో, సెప్టెంబర్ 16— జపాన్ చక్రవర్తి హిరోహిటో ఈ నెలాఖరులో అమెరికా సందర్శించడాన్ని వ్యతిరేకిస్తూ వామపక్షాలకు చెందినవారు రాజకుటుంబానికి చెందిన మూడు సౌధాలపై బాంబులు విసిరారు.

జపాన్ సాయుధ బలాల కార్యాలయం వద్ద ఉన్న ఒక జీపులో మరొక బాంబు ప్రేలి, కాపలాని దాటాకడు మరణించారు. మరొకరు గాయపడ్డారు. ఆ కారులోని వారు వామపక్ష విద్యార్థులని, వారు బాంబును విసరడానికి ముందే అది ప్రేలిందని పోలీసులు తెలిపారు.

రాష్ట్రంలో సూపర్ థర్మల్ కేంద్రం ఏర్పాటుకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 16— కొత్తగూడెంలో గాని, రామగుండంవద్దగాని సూపర్ థర్మల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి సంఘం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. ఈ సంఘ సమావేశం నేడిక్కడ జరిగింది.

రాష్ట్రంలోని ప్రాంతెట్టులకు 12 కోట్ల రూపాయల మేరకు ఆర్థికసహాయం అందచేయాలని కమిటీ కేంద్రాన్ని కోరింది.

యాజమాన్యంలో కార్మికులు భాగం పంచుకోవడం రాష్ట్రంలోని సహకార తొలి మిల్లులకు కూడా విస్తరింపజేయాలని కమిటీ భావించింది.

విశాఖలో ప్రత్యేక తపాలా ముద్రలు

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 16— విశాఖపట్నం నౌకా నిర్మాణకేంద్రం చిత్రంగల ప్రత్యేక ముద్రలను సెప్టెంబరు 30 వ తేదీనుంచి విశాఖపట్నంలో తంతి తపాలా శాఖ ప్రవేశపెడుతున్నది.

ఈ ముద్రలు సంవత్సరం పొడవునా ఉపయోగిస్తారు. ఉత్తరాలు, బొమ్మల పోస్టుకార్డులపైన అవసరమైన తపాలా బిళ్ళలు అంటించి విశాఖపట్నం కేంద్ర తపాలా కార్యాలయంలో కోరినట్టయితే, ఈ ప్రత్యేక ముద్రలను వేస్తారు.

ఈ నెల26నుంచి రాష్ట్రపతి విదేశ పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16— ఈ నెల 26 వ తేదీనుంచి తొమ్మిది రోజులపాటు యుగోస్లావియా, హంగరీదేశాలలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ పర్యటిస్తారు.

ఆ రెండు దేశాల నాయకులతో ఆయన చర్చలు జరుపుతారు.

బుడమేరు ప్రాంతం అభివృద్ధికి సమగ్రమైన పథకం

మంత్రి శ్రీ వెంకటరావుతో, ఇంజనీర్లతో చర్చల అనంతరం శ్రీ కృష్ణమూర్తినాయుడు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 16— దాదాపు 30 వేల ఎకరాలకు ప్రయోజనం కలిగే విధంగా బుడమేరు ప్రాంతం అభివృద్ధికి సమగ్రమైన పథకాన్ని రూపొందిస్తామని రాష్ట్ర విభజనవాడ తాలూకాలోని 20 గ్రామాలకు గన్నవరం తాలూకాలోని 20 గ్రామాలకు ప్రయోజనం లభిస్తుంది.

రాష్ట్ర మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రి, శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, పి. డబ్ల్యు. డి. శాఖ మంత్రి శ్రీ చనమోలు వెంకట్రావు, కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ విన్నపనేని కోటేశ్వరరావు, మేజర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ జె. ఎ. ముర్రె, ఇతర ఇంజనీర్లు, అధికారులతో కలసి నేడు బుడమేరు ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం జరిగిన చర్చలలో ఈ నిర్ణయానికి వచ్చారు.

పి.డబ్లు.డి. మంత్రి శ్రీ వెంకట్రావు ఆహ్వానంపై శ్రీ కృష్ణమూర్తినాయుడు, తమ శాఖ సిబ్బందితో కలసి ఈ ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం శ్రీ వెంకట్రావు స్వగ్రామమైన వెలగలేరులో చర్చలు జరిగాయి.

లిఫ్ట్ ఇరిగేషన్, వరదకట్టల నిర్మాణం ద్వారా మురుగు నీటి ముంపు నివారణ మున్నగు అన్ని అంశాలను కూలంకషంగా చర్చించి సమగ్రమైన పథకాన్ని రూపొందించవలసిందిగా చీఫ్ ఇంజనీరు శ్రీ ముర్రేను శ్రీ కృష్ణమూర్తినాయుడు కోరారు. ఈ పథకం ప్రాతిపదికపై మళ్ళీ ఒక నెల రోజుల తర్వాత ఈ ప్రాంతాన్ని సందర్శించి, ఈ పథకం అమలుపై తుది నిర్ణయం గైకొనాలని నిశ్చయించారు.

భవిష్యత్తులో మరే విధమైన చిక్కులు ఏర్పడకుండా చూసేందుకు విద్యుచ్ఛక్తి స్టేషన్లు, రోడ్లు, తదితర నిర్మాణాలతో సహా సూపరింటెండింగ్ ఇంజనీర్ స్థాయిలో సమావేశం ఏర్పాటుచేయాలని శ్రీ కృష్ణమూర్తినాయుడు శ్రీ ముర్రేకు సూచించారు.

దాదాపు 30 గ్రామాల ప్రజలకు అత్యంత ప్రధానమైన బుడమేరు అభివృద్ధి సమస్యను తీవ్రంగా పరిశీలించి, ఎంతోకాలంగా వేనకబడి వున్న ఈ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని శ్రీ వెంకట్రావు గట్టిగా విజ్ఞప్తిచేశారు.

బుడమేరు ముంపు నివారణకు, ఆ ప్రాంతంలో నీటిపారుదల సౌకర్యాల కల్పనకు మూడు శతకోటి ఘనపుటడుగుల నీరు నిల్వ వుండే ఒక రిజర్వాయరును నిర్మించాలని మిత్రా కమిటీ సిఫారసు చేసిందని, అయితే అందువల్ల సారవంతమైన భూములే కాక, కొన్ని గ్రామాలు కూడా మునిగిపోయే ప్రమాదం వున్నందున, ఈ భూముల సేకరణకు కోట్లాది రూపాయలు అవసరమైనందున ఈ ప్రతిపాదనను విరమించడం జరిగిందని శ్రీ కృష్ణమూర్తినాయుడు బుడమేరు సమస్యను వివరిస్తూ చెప్పారు.

ఒకే రిజర్వాయరు బదులు, ఒక శత కోటి ఘనపుటడుగుల నీరు నిల్వవుండే మూడు రిజర్వాయరులను నిర్మించాలన్న ఆలోచన ప్రస్తుతం ప్రభుత్వానికి వున్నదని మంత్రి చెప్పారు.

అంతేకాక, పాములవాగు రెగ్యులేటర్ నుంచి వెలగలేరు, వెల్లటూరు గ్రామాల వరకు [illegible] గ్రామాలకు వరదనష్టం రక్షణ కల్పించేందుకు వరదకట్టలు నిర్మించవలసి వున్నదనికూడా ఆయన అన్నారు.

స్థానికప్రజలు చిరకాలంగా కోరుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చేపట్టాలన్న ఆలోచన కూడాకలదని, ఇందువల్ల వెలగలేరు, వెల్లటూరు, పరిసర గ్రామాలు, గన్నవరం ప్రాంతం గ్రామాలకు ప్రయోజనం కలుగుతుందని శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు.

ఈ విధంగా కృష్ణానది నుంచి నీరు తోడే కార్యక్రమం కృష్ణా నదీజలాల ట్రిబ్యునల్ అవార్డుకు అనుగుణంగా వుండవలసివున్నదని, నీటిమట్టం మున్నగు విషయాల పరిశీలన జరపవలసివున్నదృష్ట్యా, ఈ పథకం మొత్తంపై క్షుణ్ణమైన పరిశీలన జరపాలని చీఫ్ ఇంజనీర్‌ను తాము కోరామని శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు.

అంతకుముందు విజయవాడ నుంచి మంత్రులు, ఇతర నాయకులు వెంగలేరు గ్రామానికి రాగానే గ్రామ ప్రజలుసర్పంచ్ శ్రీ అల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన మేళతాళాలతో స్వాగతం చెప్పారు.

(మిగతా 3 వ పేజీలో)

2 వ పేజీలో
ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టితో "ఆంధ్రజ్యోతి" న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి జరిపిన ఇంటర్వ్యూ

వర్ధమాన దేశాల అభివృద్ధిని త్వరితం చేయడానికి చర్యలు

ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమావేశం తాత్కాలిక కమిటీచే ఆమోదం

న్యూయార్క్, సెప్టెంబర్ 16— వర్ధమానదేశాల అభివృద్ధిని త్వరితం చేయడానికి నిర్దేశించిన కొన్ని చర్యల ప్రతిపాదనలతోగల పత్రాన్ని ఇక్కడ జరుగుతున్న ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశానికి చెందిన తాత్కాలిక కమిటీ ఆమోదించింది.

ఈ దశాబ్దం అంతంలోగా వర్ధమాన దేశాలకు నికర జాతీయోత్పత్తిలో 0.7 శాతం అధికార అభివృద్ధి సహాయ నిధికి ఇవ్వాలన్న లక్ష్యాన్ని పూరిచేయవలసిందిగా సంపన్న దేశాలకు విజ్ఞప్తిచేయడం, తాత్కాలిక కమిటీ ఆమోదించిన చర్యలలో ఒకటి.

అలాగే అంతర్జాతీయ ద్రవ్య సంస్కరణలో భాగంగా అభివృద్ధి సహాయానికి, ప్రత్యేకంగా రుణ్ణ తీసుకోడానికి గల హక్కుకు పద్ధ సంబంధం ఏర్పరచాలనేది రెండవ చర్య.

ఈ ప్రతిపాదనలన్నిటిపైనా అమెరికా అసమ్మతి తెలుపడమే గాక, కొత్త అంతర్జాతీయ ఆర్థిక పద్ధతి మౌలిక సూత్రం గురించి కూడా ప్రశ్నించింది.

కొన్ని సమస్యలపై కెనడా, యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాలు కూడా కొంత వరకు అసమ్మతి తెలిపాయి.

ప్రభుత్వ శాఖలలోని తాత్కాలిక ఉద్యోగులకు ప్రత్యేక పరీక్షలు

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి 18 మంది లెజిస్లేటర్ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 16— సచివాలయంలో, తదితర డైరెక్టరేట్లలో ఎనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధం చేయడానికి రాష్ట్రపబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రత్యేక పరీక్షలు ఏర్పాటు చేయాలని కోరుతూ 18 మంది శాసన సభ్యులు, ఒక పార్లమెంటు సభ్యురాలు ముఖ్యమంత్రికి నేడొక వినతిపత్రం సమర్పించారు.

తాత్కాలిక ఉద్యోగులందరికి ఈ ప్రత్యేక పరీక్షలు జరపకముందే నాల్గవ గ్రూపుకు చెందిన ఉద్యోగుల సర్వీసుల గురించి సర్వీస్ కమిషన్ ప్రకటన చేయకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలనికూడా వారు ముఖ్యమంత్రిని కోరారు

వినతిపత్రం సమర్పించిన వారిలో పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వి. రాధాబాయ్ ఆనందరావు, శాసనసభ్యులు శ్రీ వి. వి. రమణ, శ్రీ ఎస్. సత్తిరాజు ప్రభృతులు వున్నారు.

సినాయ్ ఒప్పందం: ఫోర్డ్ ప్రకటన

చికాగో, సెప్టెంబరు 16— సినాయ్‌పై ఈజిప్టుతో ఒప్పందంపై సంతకాలు చేయవలసిందని ఇజ్రాయెల్‌ను ఒత్తిడి చేయడం జరగలేదని అమెరికా అధ్యక్షుడు ఫోర్డు స్పష్టం చేశారు.

జూనియర్ టెయినింగ్ విద్యార్థులకు స్టయిపెండ్

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 16— ఈ సంవత్సరం నూతనంగా తెరుస్తున్న 12 జూనియరు టెయినింగ్ పాఠశాలలలో శిక్షణ పొందు విద్యార్థులకు ప్రభుత్వం నెలకు 60 రూపాయలు చెల్లించుటకు నిశ్చయించింది.

ఈ విషయాన్ని శాసనమండలిసభ్యులు శ్రీ మార్పు దాలకృష్ణమ్మ, శ్రీ డి. శివరామరాజు, శ్రీ సింగరాజు రామకృష్ణయ్య నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

"కంచుకోట" విశ్వేశ్వరరావుకు "కంచునంది"
ప్రయోగాత్మక చిత్రం "తీర్పు"నుకూడా అవార్డు విన్నులో చేర్చిన ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ అవార్డు కమిటీవారికి మాకృతజ్ఞతలు
విశ్వశాంతి యూనిట్

1975 సెప్టెంబర్ 17 బుధవారం	1975 సెప్టెంబర్ 18 గురువారం
శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద శు॥ ద్వాదశి: మ॥ 10-34 శ్రవణం మ॥ 9-55 వర్జ్యం: మ॥ 2-14 నుంచి 3-57 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపదశు॥త్రయోదశి: మ॥ 11-40 ధనిష్ఠ: మ॥ 11-43 వర్జ్యం: రా॥ 7-42 నుంచి 9.28 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

బందరు రేవు

ఒకప్పుడు ఎంతో ప్రసిద్ధి కెక్కిన రేవు బందరు. పదిహేడవ శతాబ్ద ప్రారంభంలో అది బ్రిటిష్, ఫ్రెంచి, డచ్‌వారికి ప్రధాన వ్యాపార కేంద్రంగా వుండేది. వారు అక్కడ తమ సరకులను నిల్వచేసుకొనడానికి గిడ్డంగులు నిర్మించుకున్నారు.

కాలక్రమాన దాని ప్రాధాన్యం తగ్గిపోయింది. నౌకా వ్యాపార కేంద్రం మద్రాసుకు మారింది. దానితో బందరు రాజకీయ ప్రాముఖ్యం కూడా తగ్గింది.

నాటికి, నేటికి బందరు ఏమాత్రం ఎదుగు బొదుగు లేని పట్టణంగా మిగిలిపోయింది. కృష్ణాజిల్లా ముఖ్య పట్టణంగా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు వుండడంవల్లగాని, లేకపోతే, దానికి ఇప్పుడున్న కొద్దిపాటి ప్రాముఖ్యం కూడా మిగిలేది కాదు. నూరేళ్ళనాడు ఉప్పెన కాలంలో ఏవిధంగా వున్నదో ఇప్పుడుకూడా బందరు స్థితి అంతేనని చెబుతారు. దీనిలో అతిశయోక్తి లేకపోలేదుగాని, అది కొంత వరకు నిజంకూడా. ఇందుకు ఒక ముఖ్య కారణం బందరు రేవు ప్రాముఖ్యం తగ్గిపోవడం కాగా, మరొక ముఖ్య కారణం ప్రధానమైన రైలుమార్గానికి అది దూరంగా వుండడం.

బందరు రేవుద్వారా వ్యాపారం జరగకపోలేదుగాని, అది నామమాత్రంగానే. ప్రధానంగా కాకిరాయి ఎగుమతికి ఆ రేవు ఉపయోగపడేది. దీనివల్ల దానికి ఏటో కొంత ఆదాయం లభించేది. కాని, ఇటీవలి కాలంలో అది కూడా నిలిచిపోయింది.

బందరు ఒక పెడగా వుండడంవల్ల సాధారణంగా అది అందరి దృష్టిలోకి రాదు. కాని, ఎప్పుడైనా కేంద్రమంత్రులో, రాష్ట్రమంత్రులో బందరు సందర్శించినప్పుడు మాత్రం స్థానికులు రేవు అభివృద్ధి ఆవశ్యకత గురించి విజ్ఞాపన పత్రాలు అందజేయడం, మంత్రులు ఆ విజ్ఞప్తులను సానుభూతితో పరిశీలించగలమని వాగ్దానాలు చేయడం పరిపాటి. కాని, జరిగిన పనిమాత్రం శూన్యం.

మొన్న ముగ్గురు రాష్ట్రమంత్రులు — శ్రీ చనమోలు వేంకట్రావు, శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, శ్రీ దామోదరం మునుస్వామి — బందరు సందర్శించిన సందర్భంలో మరొకసారి వాగ్దానాలు జరిగాయి. బందరు రేవు అభివృద్ధికి ఏవేవో పథకాలు వున్నమాట నిజమే. కాని, నిధుల కొరతవల్ల అవి పూర్తికాకుండానే నిలిచిపోయాయి. రాష్ట్రప్రభుత్వంవద్ద నిధులు లేవని, కేంద్రం సహాయంచేస్తే తప్ప అభివృద్ధి పనులను చేపట్టలేమని ఒక మంత్రి తెలియజేశారు. రేవు అభివృద్ధి పథకాలకు ఏమంత ఖర్చు కాబోదు కనుక, ఈ విషయమై పునరాలోచన అవసరం.

వచ్చే డిసెంబరునుంచి బందరు రేవు వ్యాపారం తిరిగి ప్రారంభం కాబోతున్నదని అంటున్నారు. కనిసం పూర్వపు స్థాయిలోనైనా వ్యాపారం సాగించడానికి అవసరమైన మరమ్మతు పనులకు నిధులను విడుదలచేయవలసి వున్నది. ఇది అవశ్యం జరుగుతుందనే ఆశిస్తున్నాము.

తిరిగి అరబ్ గెరిల్లాలు

ఈజిప్టు, ఇజ్రాయెల్ మధ్య సినాయ్ ప్రాంతంపై ఇటీవల కుదిరిన ఒప్పందం పాక్షికమైనది, తాత్కాలికమైనది. దానివల్ల పశ్చిమాసియా సమస్య పరిష్కారం కాలేదు, కాబోదు. ఈ విషయాన్ని మొన్న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో పాలస్తీనా అరబ్ గెరిల్లాల సరికొత్త చర్య మరొకసారి జ్ఞాపకం చేస్తున్నది.

సలుగురైదుగురు గెరిల్లాలు సాయుధులై మాడ్రిడ్‌లోని ఈజిప్టు రాయబార కార్యాలయంలో ప్రవేశించి, రాయబారిని, మరి కొందరు ఉద్యోగులను నిర్బంధంలోకి తీసుకున్నారు. సినాయ్ ఒప్పందాన్ని ఈజిప్టు వెంటనే రద్దుచేయకపోతే భవనాన్ని ప్రేల్చివేయగలమని బెదరించారు.

సినాయ్ ఒప్పందం సమర్థించదగిందే. కనీసం ఈజిప్టు రంగంలో అది మరొక యుద్ధాన్ని నివారిస్తుంది. ఈజిప్టు సర్వతోముఖ పునర్నిర్మాణానికి అత్యవసరమైన శాంతి పరిస్థితులకు అది కొంత కాలంపాటు అవకాశాలను కలుగజేస్తుంది. కనుకనే ఎవరే మనుకున్నా లెక్కచేయరాదని ప్రెసిడెంట్ సాదత్ ధైర్యంగా ఆ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

కాని, ఆ ఒప్పందాన్ని పాలస్తీనా గెరిల్లాలు తీవ్రంగా నిరసించారు. సిరియా నిరసించింది. అల్జీరియా, ఇరాక్, లిబియా మొదలైన అరబ్ తీవ్రవాద దేశాలు కూడా నిరసించాయి. రష్యా సయితం ఖండించింది.

ఈజిప్టు, ఇజ్రాయెల్ మధ్య రాయబారం నడిపిన అమెరికన్ విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ అదే సమయంలో సిరియా, ఇజ్రాయెల్ మధ్య కూడా ఒప్పందానికి గట్టిగా ప్రయత్నించి వుండవలసింది. సినాయ్‌లో కొంత భూభాగం నుంచి ఇజ్రాయెల్ ఉపసంహరణకు కూడా ఒప్పించి వుండవలసింది. అప్పుడు పాలస్తీనా అరబ్‌ల సమస్య తీవ్రత కొంతవరకైనా తగ్గి వుండేది.

ఇప్పుడు సిరియా సమస్య యథాతథంగా మిగిలిపోయింది. పాలస్తీనా అరబ్‌ల సమస్య కూడా అలాగే వుండిపోయింది. వారిని రష్యా సమర్థించడంతో ఆ సమస్యలకు మరింత బలం చేకూరుతున్నది.

కాని, ఈజిప్టు రంగంలో ముందు శాంతిని సాధిస్తే, నెమ్మదిగా తక్కిన రంగాలలో కూడా సాధించవచ్చునన్న నమ్మకంతో అటు కిసింజర్, ఇటు ప్రెసిడెంట్ సాదత్ వ్యవహరించారు. ఇది ఆధారరహితమని ఇప్పుడు స్పష్టమైంది.

వచ్చే నవంబరుతో సిరియా సరిహద్దులలోని సమితి పర్యవేక్షక దళాల గడువు తీరిపోతుంది. దాన్ని సిరియా పొడిగించని పక్షంలో మరొక యుద్ధం అనివార్యం కావచ్చు. ఇది సినాయ్ ఒప్పందం విఫలంకావడానికి కూడా దారితీస్తుంది.

మాడ్రిడ్‌లో అరబ్ గెరిల్లాల అల్టిమేటమ్‌ను ఈజిప్టు ఏవిధంగా ఎదుర్కోనున్నదో చూడాలి. కాని, అంతకంటె ముఖ్యమైనది సిరియా, జోర్డాన్ రంగాలలో సినాయ్‌లోవలెనే ఏబోవిధమైన ఉపసంహరణకు ఇజ్రాయెల్‌ను ఒప్పించడం. ఈ కృషిలో రష్యా సహకారం లేనిదే అమెరికా విజయం పొందడం దాదాపుగా అసంభవం. ఇందుకు అమెరికా ప్రయత్నించక తప్పదు.

"ఆంధ్రజ్యోతి"కి ఇంటర్‌వ్యూలో ఉపరాష్ట్రపతి శ్రీ జట్టి అభిప్రాయం

"ప్రజా సేవలో దేశ భాషా పత్రికలదే అగ్రస్థానం"

"నేను నా రాష్ట్రం" అనే సంకుచిత మన సత్వాన్ని బాధ్యత గల పదవులలో వున్నవారు విస్మరించాలని, దేశం అంతా ఒక్కటే అనే వైఖరిని అవలంబించి, ఇచ్చిపుచ్చుకొనే పద్ధతితో, త్యాగబుద్ధితో అంతర్ రాష్ట్ర వివాదాల సత్వర పరిష్కారానికి వారు దోహదం చేయాలని ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి పేర్కొన్నారు.

"ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకొని, మొదట రెండురెండు రాష్ట్రాలు, ఆ తర్వాత నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కావాలి. క్రమంగా ఈ సమావేశ పరిధిని పొరుగురాష్ట్రాలకు విస్తరించాలి" అని ఆయన "ఆంధ్రజ్యోతి"కి యిచ్చిన ఒక ప్రత్యేకపు ఇంటర్వ్యూలో చెప్పారు.

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వివాదం గురించిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, అయిదు శాతం నష్టం ఎవరికివస్తే నేమి? అనే దృక్పథం ఈ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎందుకు అలవరచుకోకూడదు? అని ప్రశ్నిస్తూ, ఏ ప్రాంతంలో

"ఆంధ్రజ్యోతి"
ప్రతినిధి, న్యూఢిల్లీ

ప్రజలకు లాభం జరిగినా వారు భారత దేశంలో భాగమేకదా! అని ఆయన అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ముందున్నరాష్ట్రాల స్వరూపస్వభావాలను ప్రస్తావించి, తర్వాత ఒక రాష్ట్రంలో భాగాలను మరొక రాష్ట్రంలో కలిసిన సందర్భాన్ని శ్రీ జట్టి పేర్కొన్నారు. "శత్రుదేశాలు చర్చలద్వారా తమ సమస్యలు పరిష్కరించుకొంటుంటే, అదిమన రాష్ట్రాలకు ఎందుకు సాధ్యం కాదు? అని "ఆంధ్రజ్యోతి" ప్రశ్నలకు ఈనెల 10 వ తేదీతో 63 సంవత్సరాలు నిండిన శ్రీ బసప్ప దానప్ప జట్టి చిరునవ్వుతో సమాధానాలు చెబుతుంటే, మొదట 15 నిమిషాలు అనుకున్న ఇంటర్వ్యూ నలభై నిమిషాలు కొనసాగింది.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌తో ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి

ప్రణాళికలు

ప్రశ్న: ప్రణాళికాబద్ధమైన ప్రగతిని లక్ష్యంగా పెట్టుకొన్నా, ధ్యేయాలు, ప్రాధాన్యతలు ముందుగా నిర్ధారించుకొన్నప్పటికీ, గత పాతిక సంవత్సరాలలో సాధించవలసినంత ప్రగతి సాధించలేకపోయాము. మన ప్రణాళికలు విఫలమైనవని అంగీకరిస్తారా?

సమాధానం: ప్రణాళికలు విఫలం కాలేదు. ప్రణాళికా రచనలలో పొరపాటు జరుగలేదు. యంత్రాంగంలోను లోపంలేదు. అయితే, యంత్రాంగంలో వున్న వ్యక్తులు—వారు అధికారులు కావచ్చు, ఆనధికారులు కావచ్చు వారి వైఖరులలో లోపాలవల్లనే, అనుకున్నంత ప్రగతి సాధించలేకపోయాము. అదే సమయంలో సాధించిన బ్రహ్మాండమైన పురోగతిని కూడా తక్కువ అంచనా వేయకూడదు. కార్యక్రమాలను ముఖ్యంగా గ్రామ వికాస కార్యక్రమాలను అమలు జరిపేవారు కేవలం విద్యావంతులు, ప్రవీణులు అయినంత మాత్రాన సరిపోదు. ప్రవీణులు తమకున్న సిద్ధాంత పరిజ్ఞానాన్ని పురస్కరించుకొని బృహత్ ప్రణాళికలు, పథకాలు తయారుచేస్తారు. కాని, వాటిని అమలుచేసే వారికి గ్రామీణ పరిస్థితి, గ్రామస్థుల, పట్టణ వాసుల మన స్తత్వం గురించి పూర్తిగా అవగాహనలేకుంటే వారు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించడాలరు. ఈ పొరపాట్లే కొన్ని గతంలో జరిగాయి.

ప్రశ్న: మన ప్రస్తుత రాజ్యాంగ పద్ధతిలో ఉపరాష్ట్రపతి పదవికి పరిమిత పాత్ర కలదనే అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా?

సమాధానం: రాజ్యాంగంలో మనం పొందుపరచుకున్నట్టు, ఏ పదవికి వుండే బాధ్యతలు ఆ పదవికివున్నాయి. అయితే, వాటిని నిర్వహించే తీరుపై. నిర్వహించే వ్యక్తి సమర్థతపై ఆ పదవి ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఆధారపడి వుంటుంది.

ప్రశ్న: గతంలో ముఖ్యమంత్రి, గవర్నర్ హోదాలతోసహా మీరు అనేక పదవులు నిర్వహించారు. వాటిలో మీకు ఏ పదవి సంతృప్తిని కలుగజేసింది? భవిష్యత్తు గురించి మీరు ఏమి ఆలోచిస్తున్నారు?

సమా: ఏ పదవిలో ఉన్నా—పదవిలో లేకున్నా నేనెప్పుడూ సంతృప్తిగానే వుంటాను, నేను ఎప్పుడు ఏమీకోరుకోను. అంతా దైవ నిర్ణయం. అన్ని పదవులు—బాధ్యతలు నాకు కాకతాళీయంగానే, నేను ఫలానాది కావాలని అనుకోకుండానే లభించాయి.

ప్రశ్న: మీ పూర్వీకులు — ఉపరాష్ట్రపతి పదవిలో—శ్రీ రాధాకృష్ణ, శ్రీ జాకీర్ హుస్సేన్ విద్యావేత్తలై వుండి విద్యారంగంతో ఎక్కువ సంబంధం పెట్టుకొని అభిమానించారు. శ్రీ గిరి కార్మిక సమస్యల పట్ల శ్రద్ధతో వుండేవారు. మరి, మీకు ఏ రంగంపై ఎక్కువ మక్కువ?

ఆధ్యాత్మిక చింతన

సమాధానం: నాకు ప్రియమైనది ఆధ్యాత్మిక చింతన. భౌతికంగా ఎంత అభివృద్ధి సాధించినా, ఆధ్యాత్మిక వికాసం లేని మానవులకు సుఖశాంతులు లేవు. అందులోను మన సంస్కృతికి, సంప్రదాయాలకు, మంచికి మూలాధారం ఆధ్యాత్మికత (Spiritualism) భౌతికాభివృద్ధిని ప్రజలు ఆధ్యాత్మిక (నైతిక)అభివృద్ధితో మేళవింపచేయాలి. అప్పుడేదేశం సుసంపన్నంగా, బలంగా వుంటుంది.

ప్రశ్న: ప్రస్తుత పరిస్థితిలో పత్రికలు, ప్రత్యేకించి భాషా పత్రికలు నిర్వహించవలసిన పాత్రగురించి మీ అభిప్రాయం ఏమిటి?

సమాధానం: ఈనాడు దేశంలో ఇంగ్లీషు పత్రికలకంటె, దేశ భాషా పత్రికలు నిర్వహించవలసిన పాత్ర గురుతరమైనది. దేశ భాషా పత్రికలనే ప్రభుత్వాలు ఎక్కువ ప్రోత్సహించి వాటికి సహాయపడాలి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో ఈ పత్రికలపై ఆధారపడతారు. కొద్దిగా చదువుకున్న వారెవరు ఆంగ్ల పత్రికలు చదవలేరు. అర్థంచేసుకోలేరు. బాగా చదువుకున్న వారికిఎవరు తెలియచెప్పవలసిన పని లేదు. అందువల్ల గ్రామపునర్నిర్మాణంలో భాషా పత్రికలు ప్రధాన భూమికను నిర్వహించవలసి వున్నది.

ఉదాహరణకు, స్వదేశీఅంటేకేవలంఖాదీ ధరించడమేనని అభిప్రాయంగలంఅమాయక ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో ఈనాటికి వున్నారు. అది తప్పు. స్వదేశం అంటే దేశంలో ఉత్పత్తి అయ్యే ప్రతిదీను—దేశంలో నిర్మాణం జరిగే యంత్రపరికరాలు, వాటిద్వారా జరిగే ఉత్పత్తులు అన్నీ స్వదేశీలే. ఇవి గ్రామస్థులకు ఎవరు వివరిస్తారు? భాషా పత్రికలే. లంగ్లపత్రికలు కావు.

ప్రశ్న: ఒరిస్సాలో గత పాతిక సంవత్సరాలలో ప్రజాప్రభుత్వాలు సాధించలేని కొన్నికార్యక్రమాలను చేపట్టిన కొద్దికాలంలోనేగవర్నర్‌గా మీరు ఎలా సాధించగలిగారో వివరిస్తారా? ఇతరులుకూడా ఆ పద్ధతులే అనుసరించవచ్చు.

సమాధానం: ఒరిస్సా రాష్ట్రంలోనా 21 నెలల గవర్నర్ పదవీ కాలంలో 12నెలలు రాష్ట్రపతిపాలన కొనసాగింది. ముఖ్యంగా రెండు నీటిపారుదల ప్రాజెక్టులు నా పరిపాలనలో ప్రారంభమైనాయి. చాలాకాలం ఎదుగు బొదుగు లేని ఈ ప్రతిపాదనలకు అభ్యంతరాలు ఎక్కడ వున్నవో అవగాహనచేసుకుని వివిధ స్థాయిలో వాటి పరిష్కారానికి ప్రయత్నం చేశాను— చిట్టచివరకు కొన్ని ముఖ్య అమెయే విప్పవలసి రావడంతో ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశాను. అప్పుడే ఆ ప్రాజెక్టులు మొదలైనాయి."

శ్రీ జట్టి ఒరిస్సా గవర్నర్‌గా వున్నప్పుడే రెండు రేవులు విప్పింగ్ హార్బర్లుగా అభివృద్ధిచెందాయి. గిరిజన ప్రాంతాలకు ప్రత్యేకంగా అభివృద్ధి ప్రణాళిక వుండాలనే ప్రతిపాదన దేశంలో మొదట శ్రీ జట్టి నుంచే వచ్చింది. ఆయన ఒరిస్సా గవర్నర్‌గా వున్నప్పుడే గిరిజన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి పథకాలు తయారుచేయించి, ప్రణాళికా సంఘం, కేంద్రప్రభుత్వం అనుమతి సాధించి అమలుజరిపారు. క్రమంగా ఆ తర్వాతనే ప్రణాళికా సంఘం, కేంద్రప్రభుత్వం అదేదారి గిరిజన ప్రాంతాల ప్రత్యేకాభివృద్ధి పథకాలను దేశంలో ఇతర రాష్ట్రాలలోకూడా అమలుజరపడానికి సంకల్పించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి

పాతికేళ్ళ తరువాత ప్లాస్టిక్ పంటకాలువలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16— 2001 సంవత్సరంనాటికి భారత దేశ స్వయిపాన్ని గురించి ఒక ప్లాస్టిక్ నిపుణుడు చేసిన ఊహాగానం వింటే ఆశ్చర్యం కలుగక మానదు. అప్పటికి దేశంలో ప్లాస్టిక్‌తో నిర్మించిన ఇరిగేషన్ కాలువలు, ప్లాస్టిక్ గిడ్డంగులు వుంటాయట. మైళ్ళ పొడుగునా ట్యూబులు వేసి, వాటిద్వారా పంట పొలాలకు నీరు సరఫరాచేయడం జరుగుతుందట.

ఇండియాలో ప్లాస్టిక్ ఉపయోగాలను గురించి అధ్యయనం జరిపిన శ్రీ ఏ. డి. క్లార్కే విలేకరులతో మాట్లాడుతూ, రానున్న 25 సంవత్సరాలలో ప్రతి నీటి బొట్టును పొదుపు చేయవలసినంతగా నీటి కొరత పెరిగిపోతుందని, అందువల్ల భారతీయ వ్యవసాయ రంగంలో ప్లాస్టిక్స్ నిర్వహించే పాత్ర చెప్పనలవికాని రీతిలో వుంటుందని పేర్కొన్నారు.

అతి తక్కువగా నీటిని వినియోగించడానికి వీలైన విధానాలను ఇండియా అనుసరించవలసి రావచ్చునని, ప్లాస్టిక్ గొట్టాలు, ప్లాస్టిక్ పరికరాలు ఇందుకు అవసరమౌతాయని ఆయన చెప్పారు.

25 సంవత్సరాల భారత దేశంలో కురిసే ప్రతి వర్షపు చినుకు వ్యవసాయానికే సరిపోతుందని, త్రాగడానికి ఏమీ మిగలదని ఆయన చెప్పారు. ప్రస్తుతం వ్యవసాయానికి నీటిని వినియోగిస్తున్న తీరు వృథాచేయడమేనని ఆయన చెప్పారు.

కొత్త పద్ధతిలో నేద్యపునీరు వాడే పద్ధతి కూడా వింతగా వుంటుంది. ఏ మొక్కకు కావలసిన నీటిని ఆ మొక్క వరకే సప్లయిచేస్తారు. అంతేకాని మొక్కకు మొక్కకు మధ్య వున్న స్థలాన్ని కూడా తడిపి నీటిని వృథాచేయడం జరుగదు. నీటిలో ఎరువులను, తదితర పోషక పదార్థాలను కలిపి ఆ నీటిని మొక్కలకు అందించడం ద్వారా ఎరువులను కూడా పొదుపు చేస్తారు.

ప్రస్తుతం ఈ పద్ధతిని అర్జెంటీనాలో టొమాటాలు, దోసకాయలు మొదలైన పండ్ల తోటల పెంపకానికి వాడుతున్నారు.

పంటలపై నీటిని స్ప్రేచేసే పద్ధతి అర్జెంటీనాలో కూడా వాడుకలో వుంది.

విదేశాలనుంచి తిరిగివచ్చే వారి మారకద్రవ్య నిల్వలు

ప్రత్యేక నదుపాయానికి రిజర్వు బ్యాంకి నిర్ణయం

బొంబాయి, సెప్టెంబర్ 16— విదేశాలలో నివసిస్తూ స్వదేశానికి రాగోరే భారతీయులు తమకుగల మారకద్రవ్యాన్ని విదేశాలలోనే మూడేళ్ళపాటు కొనసాగించుకోవడానికి, ఆయా కేసుల అర్హతను బట్టి రిజర్వు బ్యాంకు అనుమతించవచ్చు.

అలాకాక, వారు వెంటనే తమ మారక ద్రవ్యాన్ని రిజర్వు బ్యాంకికి అప్పగించి, స్వదేశానికి తిరిగి వచ్చిన విమ్మట మూడేండ్లలోగా విదేశాలకు వెళ్ళే పక్షంలో ఆ నిధులను తిరిగి పొందవచ్చు.

ప్రస్తుత నిబంధనల ప్రకారం విదేశాలలోని భారతీయులు స్వదేశాలకు పంపే నిధులను బ్యాంకుల ద్వారా పంపితే నాన్ రెసిడెంట్ ఖాతాలో జమకడతారు. అయితే స్వదేశానికి తిరిగిరాగానే ఆ నిధులను రెసిడెంట్ ఖాతాగా మార్చుచేయవలసి ఉన్నది. ఖాతాలో రూపాయల రూపంలో ఉన్న నిధులను విదేశాలకు పంపడానికి వీలులేదు. రిజర్వు బ్యాంకు ఆ నిధులను విదేశమారక ద్రవ్యంగా మార్చుకోవడానికి, నిర్ణీత వ్యవధిలోపల విదేశాలకు తిరిగివెళ్ళే వారి విషయంలో అనుమతించాలని నిర్ణయించింది.

వేద మంత్రాలు, ఖురాన్, బైబిల్ హిందీ అనువాదాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16— వేద మంత్రాలు, ఖురాన్, బైబిల్ గ్రంథ సాహెబ్ సూక్తులను సంస్కృతం, హిందీ భాషలలోకి అనువదించే కార్యక్రమాన్ని లోక్సభ చెందిన భువనవాణి ట్రస్ట్ చేపట్టింది.

రెంబ్రాంట్‌పై అఘాయిత్యం

హాలెండ్‌లోని అమ్‌స్టర్‌డాం ప్రభుత్వపు మ్యూజియంలో 1885 నుంచి ఒక అపురూప చిత్ర కళాఖండం వున్నది. అది ప్రఖ్యాత చిత్రకారుడు రెంబ్రాంట్ రచించిన ప్రఖ్యాత చిత్రం "నైట్ వాచ్".

దాన్ని మొన్న ఒక ఉన్మాది కత్తితో తూట్లు తూట్లుగా పొడిచాడట. ఆ మ్యూజియంలో ఎన్నో చిత్రాలుండగా, ఆ ఉన్మాది ప్రత్యేకించి దానిపైనే ఎందుకు కత్తికట్టాడో తెలియదు. అతడు పొడిచిన కత్తిపోట్లు ప్రపంచ వ్యాప్తంగా వున్న రెంబ్రాంట్ అభిమానులందరినీ గాయపరుస్తాయి.

రెంబ్రాంట్ హాలెండ్‌లోని లీడెన్ పట్టణంలో 1606లో జన్మించాడు, 1669లో చనిపోయాడు. రినేడాన్స్ తర్వాత యూరప్‌లో ప్రదర్శించిన మహాచిత్రకారులలో రెంబ్రాంట్ ఒకడు.

1642లో రెంబ్రాంట్ చేసిన ఒక గ్రూప్‌చిత్రం అతని మొత్తం రచనలలో ప్రసిద్ధమైనది. అదే మొన్న అమ్‌స్టర్‌డామ్ మ్యూజియంలో ఉన్మాది చేతిలో కత్తిపోట్లుతిన్న చిత్రం. దానికి మొదట రెంబ్రాంట్ పెట్టిన పేరు "ది మూవింగ్ కంపెనీ ఆఫ్ కాప్టెన్ ఫ్రాన్స్ బానింగ్‌కాక్". కాని, ఎందువల్లనో దానికి 'నైట్‌వాచ్' అని పేరు వచ్చింది. ఆ పేరే ప్రసిద్ధమైంది.

1946—47 సంవత్సరాలలో ఆ చిత్రాన్ని మ్యూజియం అధికారులు పరిశుభ్రం చేయగా, దానిలో రాత్రి దృశ్యంకాక పగటి వెలుతురు కనపడిందట. అయినా, దానికి 'నైట్‌వాచ్' అనే పేరు పోలేదు. ఆ చిత్రంలో రెంబ్రాంట్ వాడిన వెలుగు నీడలు, బంగారు, ఎరుపు రంగులు దానికి ఒక గొప్ప చైతన్యవంతమైన యూనిటీని సంతరించాయని కళా విమర్శకులు అభిప్రాయపడ్డారు.

ఆ చిత్రానికి విలువ ఎవరూ కట్టలేదు గాని, కొన్ని మిలియన్ డాలర్లు వుండవచ్చునని ప్రతీతి. అందుకే దాన్ని మ్యూజియంలో ఒకప్రత్యేకపుగదిలో వుంచారు.

ఆ చిత్రాన్ని పొడిచి పాడుచేసిన పిచ్చివాడు 38 ఏళ్ళ వయస్సుగల డిరిజిక్ అనే ఉపాధ్యాయుడట. అతడిని పోలీసులు అరెస్టు చేసినప్పుడు ఏదో అలౌకిక శక్తుల ప్రోద్బలంవల్ల ఈ పాడు పనిచేశానన్నాడట. అతడు మొత్తం పదమూడుసార్లు కత్తితో పొడిచాడు. 28 సెంటిమీటర్ల పొడుగు, 8 సెంటిమీటర్ల వెడల్పుగల ఒక ముక్క ఊడివచ్చేసిందట. ఆ చిత్రాన్ని పూర్తిగా యథాతథంగా పునరుద్ధరించడం చాలా కష్టమని మ్యూజియం అధికారులు అంటున్నారు.

రెంబ్రాంట్ ప్రఖ్యాత చిత్రానికి ఎన్నో నకళ్ళు వుండవచ్చు. ఎన్నో ముద్రిత ప్రతులుండవచ్చు కాని, అవి ఏవీ అసలు చిత్రంతో సరిపోలవు. అందువల్లనే, నకలు చిత్రాలు కొద్ది డాలర్లకు లభ్యమైతే అసలు చిత్రం కొన్ని లక్షల డాలర్లకు కూడా లభ్యంకాదు.

విశాఖపట్నం లేఖ

అపరిశుభ్రతకు ఆలవాలంగా వున్న మార్కెట్లు

మొత్తం పట్నానికి రెండు మార్కెట్లు వున్నాయి. కొన్ని దశాబ్దాల కిందట కుదుప్పాం జమీందారులు అప్పటి జనాభానుబట్టి దానికి అనుగుణంగా మార్కెట్టు కట్టించారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో పురపాలక సంఘం మరొక మార్కెట్టు కట్టించింది. ఈ మార్కెట్టును చాలాకాలం చేపల మార్కెట్టని పిలిచేవారు. ఇటీవల కాలంలో దానిపేరు వల్లభాయ్ మార్కెట్‌గా మార్చారు. కుదుప్పాం మార్కెట్టులో వ్యాపారం, వల్లభాయ్ మార్కెట్టు నిర్మాణంతో చాలా తగ్గిపోయింది. వల్లభాయ్ మార్కెట్టు నిరంతరం రద్దీగా వుంటుంది. అక్కడకేటు దొంగతనాలు ఒకదిన చర్యగా ఏర్పడింది. కుదుప్పాం మార్కెట్టు ఒక ట్రస్ట్ అధీనంలోవుంది. మార్కెట్‌లో వ్యాపారంచేసే వారి నుంచి వసూలుచేసే అద్దెలు ప్రజాహిత కార్యాలకు వుపయోగించాలని అప్పటి కుదుప్పాం జమీందారులు నిర్ణయించారు. అప్పటి కుదుప్పాం జమీందారు తమ ఎస్టేటులో గిరిజనుల 'యాస్ వ్యాధి' నిర్మూలనకు ఎక్కువగా విశాఖపట్నం నుంచి డాక్టరులను తీసుకువెళ్ళి బాధపడుతున్న గిరిజనులందరికి చికిత్సచేయించేవారు. ఇప్పుడు కుదుప్పాం మార్కెటు నుంచి వస్తున్న ఆదాయం ఏం చేస్తున్నారో ఎవరికి తెలియదు.

వల్లభాయి మార్కెట్ మునిసిపాలిటీ అధీనంలో వుంది. దానినన్ని స్టాల్స్ లేకపోవడంవల్ల నేలమీద గుడ్డలుపరిచి కూరలు అమ్ముతుంటారు. మార్కెట్టులో మామూలుగానే శుభ్రత తక్కువ. వానలుకురిస్తే మార్కెట్టు అంతా జలమయం. బుళ్ళిపోయిన కూరలు దుర్గంధంకొడుతూ ఉంటాయి. చాలాకాలం కిందట శ్రీ అజిత్‌సింగ్ పురపాలకసంఘ ప్రత్యేకాధికారిగా వున్నకాలంలో ఆయన కట్టుదిట్టంగా మార్కెట్లో శుభ్రతను అమలుపరిచారు. ఇప్పుడు మార్కెట్టు పరిశుభ్రత గురించి పట్టించుకొనేవారు లేరు.

బర్మా కాందిశీకుల పేరుతో ద్వారకానగర్‌లో ఒక మురికి కాల్వ ఒడ్డున కొన్ని లక్షల వ్యయంతో ఈ మధ్యనే ఒక మార్కెట్ నిర్మించారు. ఆ మార్కెట్లో స్టాల్స్ అద్దెలు చాలా ఎక్కువగా వుండడంవల్ల, అప్పులు, సబ్సిడీలు తీసుకొని వ్యాపారాలు పెట్టినవారు చాలామంది దివాళాతీశారు. ఈ మార్కెట్టుపక్క ఒక వైపున మురికి కాలవ, ఇంకోవైపున మురికివాడ. ఈ మురికివాడకు పాలుఖాన లేకపోవడంవల్ల మార్కెట్టు వెనుక అంతా పాయిఖానాగా మారింది.

పక్కనే వున్న దొండపరిలో ఒక మార్కెట్టు వుంది. ఈ మార్కెట్టు దేవుడుగుడి పేరుతో వేలం వేస్తూ వచ్చే డబ్బును ఈ దేవుడిగుడికి వండగలకి, ఎద్దులకు ఖర్చుపెడుతున్నారు. ఈ మార్కెట్టు నెహ్రూ మార్కెటుకి ఎక్కనే వుండటంవల్ల నెహ్రూ మార్కెట్టు శిథిలావస్థలో ఎడిపోయింది.

పట్నంలో శానిటరీ మేస్త్రీలు వాడు వాడుకి వున్నారని అంటారుకాని, వారు వున్నారో లేరో తెలియదు. అలాగే పేటపేటకి మార్కెట్లు వున్నాయి. దండువీధి మార్కెట్లో కాయగూరలకి, మాంసాహారానికి భేదాలు లేకుండా ఒకేచోటపెట్టి అమ్ముతూ వుంటారు. ఎటువంటి బాహావరణంలో ఈ అమ్మకాలు సాగిస్తున్నారో చూసే పట్టణ పారిశుధ్య అధికారిలేరు. వాతావరణం కలుషితాన్ని గురించి ఉపన్యాసాలు రోజూ జరుగుతూనే వుంటాయి. హైదరాబాదునుంచి అధికారులు వస్తూనేవుంటారు. ఏదో చేస్తామని బెదిరిస్తూ వుంటారు. అయితే వారు నిజంగా పట్టణ పౌరులకు ఎటువంటి మేలు చేస్తారనే నమ్మకం మాత్రం ప్రజల్లోలేదు.

ఈ పట్నంలో జనాభా పీల్చేగాలి కలుషితం. త్రాగే నీళ్ళు కలుషితం. మార్కెట్లో పరిశుభ్రత లేకపోవడంవల్ల తినే తిండికూడా కలుషితమే.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

జనవాక్యం

సాంఘిక సంక్షేమ శాఖ ఉపకార వేతనాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఉపకార వేతనాలకు దరఖాస్తు పెట్టుకోవడానికి ఈ నెల 30 వ తేదీ చివరి రోజుగా ప్రకటించినది. కాని ఇంతవరకు ఈ దరఖాస్తు ఫారాలు జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆఫీసులలో లభ్యమవడం లేదు.

అందుచేత దరఖాస్తులను పంపేగడువు వచ్చేనెల 31 వ తేదీ వ

కొల్లేటి ముంపు నివారణకు తక్షణ చర్యగా రెండు కోట్లతో పథకం

రాష్ట్రప్రభుత్వ సంకల్పంపై మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

పెదమెడ్లగాడి, సెప్టెంబరు 15— కొల్లేటి ముంపు నుంచి కొన్ని వేల ఎకరాలకు తక్షణం విముక్తి కలిగించేందుకు రెండు కోట్ల రూపాయల వ్యయంతో చంద్రయ్య డ్రెయిన్‌ను వెడల్పుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నది. రాష్ట్ర మధ్యతరహా నీటి పారుదల మంత్రి శ్రీ వానిశెట్టి కృష్ణమూర్తినాయుడు నేటి సాయంత్రం ఇక్కడ ఈ విషయం ప్రకటించారు.

రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ దన మోలు వెంకటరావు, కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు లతో కలిసి మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు పోలుకొండ వద్దనుంచి లాంచీలో పెదమెడ్లగాడి వంతెన ఆవలి దరన చంద్రయ్య డ్రెయిన్‌లో నీటికదలిక తగ్గిపోయిన స్థితిని పరిశీలించారు. పలువురు స్థానిక నాయకులు, పత్రికావిలేకరులు కొన్ని మైళ్ళమేరకు వర్షపు జలులలో సాగిన ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం పెదమెడ్లగాడి వంతెన పై జరిగిన సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కొల్లేటి నీటి మట్టం పెరగకుండా చూడాలని, బోట్లు వేయడం ద్వారా ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఉప్పుచేపు దరకు చంద్రయ్య డ్రెయిన్‌కు కొనసాగింపుగా కనీసం 50 గజాలయినా కాల్వను వెడల్పుచేయాలని ఆయన సూచించారు.

శ్రీ కృష్ణమూర్తినాయుడు ప్రసంగిస్తూ కొల్లేటి ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి మిశ్రా కమిటీ 23 కోట్ల వ్యయం కాగల పథకాన్ని సిఫారసు చేసినప్పటికీ, ఆ తర్వాత మరికొన్ని కార్యక్రమాలు అదనంగా చేర్చినందువల్ల వ్యయం 66 కోట్లకు పెరిగిందని చెప్పారు. డ్రెయినేజి సెస్సువల్ల 21 కోట్లు లభించగా, ఇప్పటికి 23 కోట్లు వ్యయం చేయడం జరిగింది. అయిదేళ్ళపాటు పొడిగించిన డ్రెయినేజి సెస్సువల్ల మరి 14 కోట్లు లభిస్తుంది. మిగతా 31 కోట్లు ప్రభుత్వంభరించవలసి వున్నదని మంత్రి వివరించారు.

దీర్ఘకాలం పాటు సాగే ఈ పథకంలో ఇప్పటికే పెద్ద డ్రెయిన్‌ల త్రవ్వకం వల్ల కొల్లేటి ప్రాంత ప్రజలకు ఎంతో సహాయం ఒనగూడిందని మంత్రి చెప్పారు.

కొల్లేటి సరస్సులోకి మడుగును చేరవేసే ప్రధాన కాల్వలలో ఒకటైన చంద్రయ్య డ్రెయిన్‌ను కనీసం పంట అడుగులైనా వెడల్పుచేసే ఆవశ్యకతను తాము గుర్తించామని, ఇందుకు అవసరం కాగల రెండుకోట్ల రూపాయలకు వచ్చే డ్రెయినేజిబోర్డు సమావేశంలో అనుమతి కోరడం జరుగుతుందని శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు. ఈ కార్యక్రమం పూర్తిచేయడానికి రెండు లేదా మూడేళ్ళు పడుతుంది.

కొల్లేరు ప్రాంతంలో డ్రైనేజి బోర్డు సమావేశం

డ్రయినేజి బోర్డు వచ్చే నెల ఒకటి, రెండు వారాలలో కొల్లేరు ప్రాంతంలో సమావేశం కానున్నదని, ముఖ్యమంత్రి ఈ సమావేశంలో పాల్గొంటారని శ్రీ కృష్ణమూర్తినాయుడు తెలిపుజేశారు.

చంద్రయ్య డ్రెయిన్‌ను వెడల్పుచేయు పనితోపాటు మడుగునీటి పారుదలకు ఆటంకంగా, విచ్చలవిడిగా అల్లుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించే కార్యక్రమం కూడా తక్షణం చేపట్టవలసి వున్నదని మంత్రి అన్నారు. ఈ విషయమై తాత్కాలికంగా కొంత పని సాగుతున్నప్పటికీ, ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి పెద్ద డ్రెడ్జర్లను ఉపయోగించవలసివుంటుందని ఆయన అన్నారు.

స్థానిక రైతులు ఈ కార్యక్రమం అమలుకు పూర్తి సహకారం యివ్వగలమని హామీ యిచ్చారని ఆయన తెలిపారు.

అంతకు ముందు మంత్రులు లాంచీలో ప్రయాణించి పెదమెడ్లగాడి వద్ద ఒడ్డుకు చేరగానే, పరిసర గ్రామాల ప్రజలు పలువురు వారికి పూలమాలలతో స్వాగతం పలికారు.

పెదపాడు సమితి అధ్యక్షుడు శ్రీ గారపాటి చినకనకయ్య మరి పలువురు స్థానికులు మంత్రులకు వినతి పత్రాలు సమర్పించారు.

ఆ తర్వాత అయిభీమవరంలో మంత్రుల గౌరవార్థం శ్రీ కనుమూరి రామమూర్తిరాజు విందుచేశారు.



"తరతరాల తెలుగుజాతి వైభవం" మ్యూజియం భవనాలను శంకుస్థాపన చేసిన తరువాత బాటసమూనాను పరిశీలిస్తున్న రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును ఫొటోలో చూడవచ్చు

"అర్చకుల భూములను విక్రయించే తలంపు ప్రభుత్వానికి లేదు"

ముఖ్యమంత్రి స్పష్టీకరణ

హైదరాబాద్, సెప్టెంబరు 15— దేవాలయ అర్చకుల స్వాధీనంలో వున్న భూములను విక్రయించే తలంపు ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు స్పష్టం చేసినట్టు రాష్ట్ర అర్చక కాంగ్రెస్ నేడొక ప్రకటన చేసినది.

దేవాలయం భూములను విక్రయించాలన్న ప్రతిపాదనను విరమించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ అర్చక కాంగ్రెస్ ప్రతినిధులు కొందరు నేడు ముఖ్యమంత్రిని కలుసుకొని వినతి పత్రం సమర్పించగా ఆయన అలా స్పష్టం చేశారు.

రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు శ్రీ సోమరాజుపల్లి వెంకటరావయ్య నాయకత్వంలో ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కలుసుకొన్నది.

రాష్ట్రంనుంచి ప్రత్తి, పొగాకు ఎగుమతులకు కృషి

విదేశాలకు ప్రతినిధివర్గాలను పంపాలని మంత్రి శ్రీ మునుస్వామికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 15— 20 కోట్ల రూపాయల విలువైన ప్రత్తి, పొగాకు నిల్వలు రైతులవద్ద వున్నాయని, వాటి విడుదలకు రైతులు, వ్యాపారులు, అధికారులలో ఒక ప్రతినిధివర్గాన్ని రాష్ట్ర వాణిజ్య మంత్రి నాయకత్వంలో విదేశాలకు పంపాలని, ఎగుమతి ఆర్డర్లు సంపాదించాలనికోరుతూ నేడు పశ్యశ్రీ, వాణిజ్య శాఖల మంత్రి శ్రీ డి. మునుస్వామిని ప్రత్తి, పొగాకు పరిశ్రమ ప్రతినిధి వర్గం కోరింది.

అధిక వర్షాల కారణంగా కొన్ని భూములలో పొగాకు విత్తనాలు చల్లి పోయాయని, ప్రత్తి నిల్వలు పేరుకుపోగా, పెట్టుబడులేక రైతులు పలు దాడులు పడుతున్నారని ఈ ప్రతినిధివర్గం మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొంది.

రష్యాదేశంతో మిత్రదేశాలతో సంప్రదించి తక్షణం కనీసం అయిదు వేల టన్నుల పొగాకు కొనుగోలుచేయించాలని ప్రతినిధివర్గం మంత్రిని కోరింది.

ప్రత్తిని వాణిజ్య పంటలలో చేర్చడం సముచిత చర్య కాగలదని, రైతులు, వర్తకుల సమస్యలను సానుభూతితో పరిశీలించగలనని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ ప్రతినిధివర్గానికి రాష్ట్ర ప్రత్తి సంఘం కార్యదర్శి, ఇండియన్ టుబాకో అసోసియేషన్ కోశాధికారి శ్రీ ఎం. ఇన్నయ్య నాయకత్వం వహించారు.

బ్లాక్ మార్కెట్ అరికట్టడానికి తీవ్ర చర్యలు

నిత్యావసరవస్తువుల ధరలు ఆత్యయిక స్థితిలో తగ్గుముఖం పట్టాయని, శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో, మనముఖ్యమంత్రి అధ్వర్యంలో బ్లాక్ మార్కెట్లను అరికట్టడానికి తీవ్ర చర్యలు గైకొనగలమని మత్స్య శాఖ మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి నేడిక్కడ చెప్పారు.

నేటి సాయంత్రం గుంటూరు సూపర్ బజార్, తదితర సంస్థలను మంత్రి తనిఖీ చేశారు.

అన్ని వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టాయని, కందిపప్పు ధర మాత్రం పెరిగిందని మంత్రి తెలిపారు. పట్టణంలోని పెట్రోల్ బంకులను, కొంతలు తూకాల అధికారులతో మంత్రి తనిఖీ చేశారు.

ఈ తనిఖీలో కొన్ని బంకులలో లీటరుకు 10 నుంచి 15 సి.సి. పెట్రోలు కొంతలలో లేదా వచ్చిందని, భవిష్యత్‌లో ఈ విధంగా కొంతలలో లేదా వస్తే చట్టం క్రింద కఠినచర్యలు గైకొనగలమని బంకుల యజమానులను హెచ్చరించినట్టు మంత్రి తెలిపారు.

ఈ నెల ఏడవ తేదీన ప్రారంభమై, 31 వరకు ఇరాన్ రాజధాని టెహరాన్‌లో జరుగుతున్న ప్రపంచ వాణిజ్య ప్రదర్శనకు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టరు శ్రీ ఉమాపతి, తదితరులను పంపినట్టు ఆయన తెలియజేశారు.

ఆ ప్రదర్శనలో మన రాష్ట్రంనుంచి మానెలు, చేతివస్తువులు, పొగాకు, చేనేత వస్త్రాలు, తదితర వస్తువులను ప్రదర్శిస్తున్నారు.

కాసినాడు, విశాఖపట్నం, నిజాంపట్నం రేవులను చేపల రేవులుగా అభివృద్ధిచేసే నిమిత్తం తగునిధులను సమకూర్చుకొనేందుకు చేసేప్రయత్నంలో భాగంగా ప్రపంచం ద్వాంకి ప్రతినిధులతో రెండు సార్లు సమావేశాలు జరిపామని, తుదిసమావేశం త్వరలో బెంగుళూరులో జరుగుతుందని మంత్రి చెప్పారు.

మార్కెట్‌లో చేపలు కిలో 6-50 రూపాయలు అమ్ముతుంటే, పశ్యశాఖ సహాయంతో జాలరుల సంక్షేమానికి హైదరాబాద్‌లో ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేసి, వారి చేత కిలో 2-50 రూపాయలకే ప్రజలకు అందజేస్తున్నామని శ్రీ మునుస్వామి చెప్పారు.

ప్రతిరోజు కలకత్తాకు చేపల ఎగుమతి జరుగుతున్నదని, ఇంకా ఎక్కువ గిరాకి వుందని ఆయన అన్నారు.

కోస్తా ప్రాంతం జాలరుల సమస్యలను తెలుసుకునే నిమిత్తం తాను తీరాల ప్రాంతాలలో రేపు పర్యటించనున్నట్టు మంత్రి చెప్పారు.

నిర్బంధితులతో సహా పాలస్తీనా గెరిల్లాలు అల్జీర్స్ రాక

అల్జీర్స్, సెప్టెంబరు 16— మాడ్రిడ్‌లోని ఈజిప్టు రాయబార కార్యాలయంలో పట్టుకున్న నిర్బంధితులను తీసుకుని వాలస్తీనా గెరిల్లాలు ప్రయాణం చేసిన అల్జీరియా విమానం నేటి ఉదయం ఇక్కడ చేరుకున్నది.

ఈజిప్టు ప్రెసిడెంటు అన్వర్ సాదత్ అల్జీరియా ప్రెసిడెంటు బౌమెదిన్‌కు వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేసిన అనంతరం విమానాన్ని పంపి, తమ దేశంలో గెరిల్లాలకు తాత్కాలికి ఆశ్రయం కల్పించడానికి అల్జీరియా అంగీకరించింది.

అరబ్ రాజ్యాల ఉన్నత ప్రయోజనాలను కాపాడడానికి చూసినట్టు కారణాల దృష్ట్యా ఈ చర్య గైకొన్నట్టు ప్రభుత్వ రేడియో ప్రకటించింది.

ఈ ప్రత్యేక విమానంలో నల్లరుపు పాలస్తీనా గెరిల్లాలు వారు పట్టుకున్న అందుగుడు నిర్బంధితులు వచ్చారు. నిర్బంధితులలో ముగ్గురు అరబ్ రాయబారులుకూడా వున్నారు.

ఇజ్రాయెల్‌లో ఈజిప్టు కుదుర్చుకున్న సినాయ్ ఒప్పందాన్ని ఖండిస్తూ అప్పుడు అరబ్ రాయబారులు ఒక ప్రకటనపై సంతకాలు చేశారని ఆ గెరిల్లాలు పేర్కొన్నారు.

46 గంటలపాటు సాగిన ఈ ఉద్రిక్త హింసాచారాలకు దారితీయకుండా ముగిసిపోవడంపట్ల స్పానిష్ పోలీసులు సంతృప్తిని వ్యక్తంచేశారు.

భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం రొమ్మిది గంటలకు విమానం దిగగానే నిన్న ఈజిప్టు రాయబార కార్యాలయంలో నిర్బంధించిన ఈజిప్టు రాయబారి అబ్దుల్ గఫార్, ఆయన ప్రెస్ కార్యదర్శిని, కాన్సల్‌ను విడుదల చేశారు.

అల్జీర్స్ రాయబారి ఖలీద్, ఇరాక్ రాయబారి హసన్ అల్ నాకిబ్ ఈ బృందంలోని అల్జీర్స్ వెళ్ళారు.

సినాయ్ సమస్యపై ఇజ్రాయెల్‌లో కుదుర్చుకున్న ఒప్పందానికి ఈజిప్టు ఒకగంటముందు గెరిల్లాలలో ఒకరు పెరిస్ లో స్పానిష్ రేడియో లో జరిపిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినాయ్ ఒప్పందాన్ని ఖండిస్తూ ఒక ప్రకటనపై ఈజిప్టు రాయబారి అబ్దుల్ ఖాదర్, సవేద్, జోర్డాన్, ఇరాక్, లిబియా రాయబారులు సంతకాలుచేశారని, అరబ్ రాయబారి సంతకం దస్తూరీ గుర్తుపట్టి వీలులేకున్నదని చెప్పారు.

పోలీసు లాకప్‌లో వ్యక్తి మృతి

కర్నూలులో సలుగురు కానిస్టేబిల్స్ సస్పెన్షన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, సెప్టెంబర్ 15— గత శనివారంనాడు స్థానిక మూడవ టౌన్ పోలీసులు దోయి ఓబులేసు అనే వ్యక్తిని అరెస్టుచేసి లీసుపచ్చి స్టేషన్‌లో లాకప్‌లో వుంచారు. అతడు తాగి అల్లరి చేస్తున్నట్టు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి చేసిన ఆరోపణపై పోలీసులు ఈ చర్య గైకొన్నారు.

అయితే ఓబులేసు లాకప్ గదిలోని కిటికీచువ్వలకు ఉరివేసుకునిచనిపోయాడు. అతని మృతదేహాన్ని డ్యూటీలో వున్న పోలీసులు లాకప్ గది నుంచి తొలగించి, స్టేషన్‌కు 200 గజాల దూరంలో వున్న బావిలో పారవేశారు.

తాలూకా మేజిస్ట్రేట్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ సంఘటన సందర్భంగా ఇద్దరు సెంట్రీలతోసహా నలుగురు పోలీసు కానిస్టేబిల్స్‌ను సస్పెండుచేశారు.

బుడమేరు అభివృద్ధి

(1 వ పేజీ తరువాయి)

దేవాలయానికి తీసుకువెళ్ళారు. అక్కడ పూజలు జరిపారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆర్భాటం, హడావుడి లేకుండా అనతికాలంలో ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టినందుకు శ్రీ వెంకట్రావును ఆయన అభినందించారు. శ్రీ వెంకట్రావు శాసనసభ్యుడు కాకపూర్వం ఈ ప్రాంతంలో పబ్లిరోడ్డులు కాని, విద్యుచ్ఛక్తి కాని, మంచినీటి సౌకర్యం కాని వుండేవి కావని, ఈ ప్రాంతానికి సాగర్ నీటిని లభింపజేయడానికి శ్రీ వెంకట్రావు చేతిలో చేస్తున్న కృషిని శ్రీ కొడేశ్వరావు ప్రస్తుతించారు.

శ్రీ కృష్ణమూర్తినాయుడు గ్రామప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రత్యేక ప్రయోజనాన్ని ఆశించకుండా, ఒక కర్తవ్యంగా ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టాలని, ఈ విషయంలో శ్రీ వెంకట్రావు చేస్తున్న కృషి శ్లాఘనీయమని ప్రశంసించారు.

దేశ సౌభాగ్యాన్ని పెంచే కృషిలో భాగంగా రాష్ట్రంలో అదనంగా 20 లక్షల ఎకరాలు సాగుకుకావాలని కేంద్రం లక్ష్యం నిర్ణయించిందని, అసంపూర్తిగా వున్న ప్రాజెక్టులను పూర్తిచేయడంద్వారా 23 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి రాగలవని అన్నారు. ఇదికాక ఎరువులవల్ల వున్న పథకాలు పూర్తిచేస్తే మరి 20 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని, వీటికి ఆర్థిక వనరులు సమకూర్చుకోవలసి వున్నదని ఆయన అన్నారు.

పెనమలూరు సమితి అధ్యక్షుడు శ్రీ కోమటి భాస్కరరావు వందన సమర్పణ చేశారు. గ్రామసర్పంచ్ శ్రీ అల్లూరి వెంకటేశ్వరరావు వినతిపత్రం సమర్పించారు.

పారిశ్రామిక ముడిసరకుల ధరల పెరుగుదల ప్రభావం

సాధారణ ధరలస్థాయిపై వుంటుందని రాష్ట్ర వాణిజ్యమండలుల సమాఖ్య అధ్యక్షుని వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 15— పరిశ్రమలకు అవసరమైన ఇంధనాలు, కీలకమైన ముడి సరకుల ధరలు ఇటీవల పెరిగాయని, దాని ప్రభావం సాధారణ ధరల స్థాయిపై బహుముఖంగా వుండగలదని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మద్దిరంగనాథరాయి నేడొక ప్రకటనలో హెచ్చరించారు.

డీజిల్, హ్యూయల్ ఆయిల్, ఉక్కు, అల్యూమినియంలతో పదార్థుల ధరలు పెరిగాయని, ఈ పెరుగుదల విద్యుచ్ఛక్తి రేట్లపై పాక్షికంగా వుంటుందని కూడా ఆయన వివరించారు.

అయితే, ఈ పరిణామాలు ప్రధానంగా అతిస్వల్పంగా ధరలపై వుండేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామికులు కృషి చేయాలని, ఇందుకు కార్మికుల సహకారాన్ని కూడా అందజేయాలని ఆయన అన్నారు.

సాధారణ ధరల స్థాయి పెరుగుదలకు దోహదంచేసే సందర్భాలలో పరోక్ష పన్నులలో ప్రభుత్వం రాయితీలను ఇచ్చి, పరిస్థితిని అదుపులో పెట్టాలని ఆయన అధికారులను సూచించారు.

సమితులలో ఖాళీలకు ఎన్నికలు వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 15—పంచాయతీ సమితుల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యుల ఖాళీస్థానాలు గాని, స్థాయీ సంఘాల సభ్యుల స్థానాలుగాని భర్తీచేయడానికి వచ్చే జనవరి 16 వరకు ఎన్నికలు జరపరాదని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ భూములలో చెట్ల పెంపకం

హైదరాబాద్, సెప్టెంబరు 15— రామగుండంలోని ఫెర్టిలైజర్ కార్పొరేషన్‌కు చెందిన భూములలో 15 వందల రకాల చెట్లను పెంచడానికి అటవీ శాఖ కేటాయించింది.

ఫ్యాక్టరీల, సలహా సంఘాల ఏర్పాటు ప్రతిపాదన

ప్రభుత్వపరిశీలనలో వున్నట్టు శ్రీ అంజయ్య వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 16— కార్మికులకు, యాజమాన్య వర్గాలకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పుటకు, కార్మికుల హక్కుల పరిరక్షణ నిమిత్తమై ఫ్యాక్టరీ సలహా సంఘాలను నియమించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నేడిక్కడ తెలియజేశారు.

ఈ సలహా సంఘం కేవలం ఫ్యాక్టరీ కార్మికులకే పరిమితం కాకుండా, వ్యవసాయ కార్మికులు, దుకాణాల గుమస్తాలు ఇత్యాదుల సమస్యలను కూడా పరిష్కరించగలదని శ్రీ అంజయ్య అన్నారు.

పరిశ్రమలలో పనిచేసే కార్మికులు పాటించవలసిన భద్రత, ఆరోగ్య సంరక్షణ చర్యలను బోధించే తెలుగు కోర్సులకు ఇంజనీర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రారంభోత్సవంచేస్తూ మంత్రి ఈ ప్రకటన చేశారు.

చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు అధ్యక్షత వహించారు.

శ్రీ అంజయ్య మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం దృష్టిలో పుంచుకుని ఫ్యాక్టరీ నిబంధనలను కూడా సడలించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలియజేశారు.

కార్మికులకోసం సంపత్సరానికి కొన్ని ఇళ్ళు కట్టాలని కూడా ప్రభుత్వం ముందుకు వస్తున్నదని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ కేశవులు ప్రసంగిస్తూ, కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ఆయా పరిశ్రమలకు లైసెన్సులు ఇస్తున్న సమయానే విధిగా యజమానులు కార్మికులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటుచేసే నిబంధన పెడితే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తపరిచారు.

యజమానులు అధిక లాభాలుతీసి ఇన్‌కంటాక్స్ వారికి ముట్టజేప్పేకన్నా, పరిశ్రమ కార్మికుల సంక్షేమ పథకాలకు ఉపయోగించాలని అన్నారు.

కొలుపు శ్రీ కె. నరసింహరాజు సభికులకు స్వాగతం పలికారు. డాక్టరు ఎస్. వి. భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

9 మంది జిల్లా సంక్షేమ శాఖ అధికారుల నిర్బంధ ఉద్యోగ విరమణ

హైదరాబాద్, సెప్టెంబరు 15— ఈ దిగువ తెలిపిన అరుగురు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ప్రభుత్వం నిర్బంధంగా ఎదవీ విరమణ చేయించినట్టు నేడు గెజెట్‌లో ప్రకటించారు.

శ్రీయుతులు హమీదుల్లా (నల్లగొండ) ఇబ్రహీంషరీఫ్ (అదిలాబాద్), కె. నారాయణస్వామి, పి. సూర్యనారాయణమూర్తి, ఎస్. ఎ. షఫీ.

గుజరాత్ గవర్నరు శ్రీ కె. ఎ. విశ్వనాథ్ కేరళలో రొమ్మిది రోజులు పర్యటించడానికి 14 వ తేదీన త్రివేంద్రం వచ్చారు.

సంక్షుభిత వార్తలు

భుట్టోకు కోసిగిన్ సానుభూతి సందేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16— ఇటీవల వరదలవల్ల లీప్రస్థానికి గురి అయిన పాకిస్తాన్‌కు సానుభూతి తెలుపుతూ ప్రధాని భుట్టోకు సోవియెట్ ప్రధాని కోసిగిన్ సందేశం పంపినట్టు పాక్ రేడియో ప్రకటించింది.

యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో చైనా దౌత్య ప్రతినిధి

బ్రస్సెల్స్, సెప్టెంబర్ 16—యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో చైనా తమ రాయబారిని నియమించడంద్వారా ఆ సంస్థలో సంబంధాలుకల దేశాల సంఖ్య 103 కు పెరిగింది.

వంట నూనెలలో కల్తీ

నాగపూర్, సెప్టెంబర్ 16—ఇక్కడి లోతు వర్తకుల దుకాణాలలో అధికారులు సేకరించిన శాంపిల్స్‌లో నాలుగింట మూడువంతులు కల్తీ అయినట్టుగా తేలిందని వారు ప్రకటించారు.

బవేరియాలో నాటో పదాతి దళాల విన్యాసాలు

బాన్, సెప్టెంబర్ 16—అధ్యాత్మక విన్యాసాలకై వచ్చిన నాటోదేశాల పదాతి దళాలు రాకెట్, శతఘ్నులతో బవేరియా దక్షిణ, తూర్పు ప్రాంతాలు యుద్ధరంగాన్ని మరపించేటట్టుగా వున్నాయి.

మాస్కోలో బంగ్లాదేశ్ ప్రత్యేక రాయబారి

ఢాకా, సెప్టెంబర్ 16—మాస్కోలో తన ప్రత్యేక దూతగా పార్లమెంటు సభ్యుడు మొహియుద్దీన్ అహమద్‌ను బంగ్లాదేశ్ అధ్యక్షుడు ముష్తాక్ అహమద్ నియమించారు.

తమిళనాడులో లాటరీల నిలిపివేత

మద్రాసు, సెప్టెంబర్ 16—డి.ఎం.కె. పంథాపక నాయకుడైన శ్రీ అన్నాదురై జయంతి సందర్భంగా తమిళనాడులో ప్రభుత్వ లాటరీలను నిన్నటినుంచి నిలిపివేశారు. ఇతర రాష్ట్రాల లాటరీ టికెట్లు అమ్మకాన్ని కూడా నిషేధించారు.

విదేశాలలోని భారతీయ వర్తకుల పాస్‌పోర్టులు రద్దు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16— బహరేన్‌లో అక్రమ ఆర్థిక కార్యకలాపాలు సాగిస్తున్నందుకై నలుగురు దేశపు మంది భారతీయ వర్తకుల పాస్‌పోర్టులను రద్దుచేశారు.

డిటెన్షన్ ఉత్తర్వులు లోప రహితంచేయాలని ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 — అత్యవసర పరిస్థితి ప్రకటన సందర్భంలో జారీచేసిన డిటెన్షన్ ఉత్తర్వులు చట్టరీత్యా పరిమితంగా కట్టుదిట్టంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు ఆదేశించింది.

చట్టరీత్యా నిబంధనలకు అనుగుణంగా లేనట్టి ఉత్తర్వులను సవరించవలసిందిగా కూడా కేంద్రం ఆదేశించింది.

మీసాక్రింద ఒకవ్యక్తి డిటెన్షన్ చేయడానికి ఆ వ్యక్తికార్యకలాపాలు ఆ చట్టం 3 వ సెక్షన్‌లోని ఒకటవ సబ్‌సెక్షన్ నిర్వచించిన కార్యకలాపాలుగా వుండాలని, అలా లేనప్పుడు అడిటెన్షన్ ఉత్తర్వు చెల్లదని కేంద్రం వివరించింది.

పై సెక్షన్‌లో దేశ భద్రత, అత్యవసర సర్వీసుల నిర్వహణకు సంబంధించిన కార్యకలాపాలను పేర్కొన్నారు.

జంటనగరాలలో భారీ వర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 16— వారం రోజుల లోపల జంటనగరాలలో నేటి రాత్రి రెండవ పర్యాయం భారీ వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.

నగరంలోని కొన్ని ప్రాంతాలలో పలు రోడ్లు వర్షపు నీటిలో మునిగిపోవటంతో రోడ్లు రహదారి స్థంభించిపోయింది.

నేటి రాత్రి ఆరుగంటల నుంచి రెండు గంటలసేపు ఉరుములు మెరుపులతో భారీ వర్షం పడడంవల్ల కార్యాలయాల నుంచి ఇళ్ళకు వెళ్ళే ఉద్యోగులు పలుచోట్ల నిలబడిపోవలసివచ్చింది.

వర్షాల మూలంగా దెబ్బతిన్న నగరంలో పలు ప్రాంతాలను మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ బల్లా సుబ్బారాయుడు నేడు సందర్శించారు.

ఈ సందర్భంగా జియాగూడలో ఇళ్లు కూలిన కారణంగా కొడుకును కోల్పోయిన శ్రీ చిన్నయ్యకు మంత్రి ఉదారంగా ప్రభుత్వం మంజూరుచేసిన సొమ్మును అందజేశారు

శ్రీనగర్‌లో 25 పత్రికల డిక్లరేషన్‌లు రద్దు

శ్రీనగర్, సెప్టెంబర్ 16— నిర్ణీత కాల వ్యవధి ప్రకారం సవ్యంగా పేలు వడడం లేదన్న కారణంగా నాలుగు దినపత్రికలతో సహా 25 వారాపత్రికల డిక్లరేషన్లను జిల్లా మేజిస్ట్రేట్ రద్దుచేశారు.

లేసర్ కిరణాలతో కాన్సర్ వ్యాధి నిర్ణయం

సీటిల్, వాషింగ్టన్, సెప్టెంబరు 16— లేసర్ కిరణాలను ఉపయోగించే కొన్ని విధానాలు విజ్ఞాన శాస్త్రం ఆధారంగా రచించిన నవలలో పేర్కొనబడే విధంగా అద్భుతంగా వుంటాయి అయితే లేసర్ కిరణాలను వైద్యం అతి సున్నితమైన పనులకు ఉపయోగిస్తున్నారు.

రోబోటీ యుగంలో లేసర్ కిరణాల ఉపయోగాలు అనేకం కాగా, ప్రాథమిక దశలో క్యాన్సర్ వ్యాధి కనుగొనడానికి, ఉదరకోశంలో అల్సర్ వ్యాధికి చికిత్స చేయడానికి, రక్త ప్రసారాన్ని కొలవడానికి, శస్త్రచికిత్స చేసేటప్పుడు రక్తనాళాలను సీలు చేయడానికికూడా లేసర్ కిరణాలు ఉపయోగిస్తుగలవని కనుగొన్నారు.

పేరుచేయబడిన రెటీనాను తిరిగి అతికించడానికి పెద్ద సంపత్తిగా నేత్రవైద్యులు లేసర్ కిరణాలను చిన్న 'వెల్డింగ్ టార్చి' మాదిరిగా ఉపయోగిస్తున్నారు.

లేసర్ కిరణం ఉపయోగాలను గమనించినప్పుడు అవి ఆలోచనలను ప్రేరేపించేదిగా వుంటుంది. వాషింగ్టన్ యూనివర్శిటీలో లేసర్ కిరణాలతో జరుపుచున్న పనులనుచూస్తే వైద్యశాస్త్రంలో ఆ కిరణాల ఉపయోగం ఎంతటిలో తెలిసివస్తుంది.

"మిల్లిమీటర్‌లో పదవవంతు లేదా పదవవంతు లేసర్ కిరణంలో ఆపరేషను చేయవచ్చు" అని వాషింగ్టన్ యూనివర్శిటీ అసిస్టెంట్ చైర్మన్ డాక్టర్ డాన్ ఎడ్వర్డ్స్ చెప్పారు.

'పార్లమెంటు అధికారాలు అపరిమితంకావు'

శ్రీమతి ఇందిరాగాంధి కేసులో శ్రీ శాంతిభూషణ్ వాదన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15— భారత దేశపు పార్లమెంటు బ్రిటిషు పార్లమెంటువలె స్వాధికార సంస్థ కాదని, అందువల్ల తనపరిధిలో రాజ్యాంగ నిర్మాణాధికారాలను చెలాయించే సందర్భంలో కూడా అన్ని అధికారాలను తన ఇష్టం వచ్చినట్టు వినియోగించే అధికారం దానికి లేదని శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నిక కేసులో నేడు సుప్రీంకోర్టు ఎదుట శ్రీ రాజనారాయణ్ అధ్వర్యంలో శ్రీ శాంతి భూషణ్ పేర్కొన్నారు.

ఈ కేసులో అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే, సోలిసిటర్ జనరల్ శ్రీ లాల్‌నారాయణసిన్హా ప్రభృతులు చేసినవాదనలను ఖండిస్తూ శ్రీ శాంతి భూషణ్ ఈ విధంగా అన్నారు.

కేశవానందభారతి కేసులో

గుజరాత్‌లో అతివృష్టి: 11 మంది దుర్మరణం

బీహారులో తిరిగి గంగ, కోసీ నదుల ఉధృతి

గాంధీనగర్, సెప్టెంబర్ 16— ఉత్తర గుజరాత్‌లోని మెహ్‌సానా జిల్లాలో కేడ చిన మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల ఫలితంగా 11 మంది వ్యక్తులు మరణించారని, 15000 ఇళ్ళు కూలి పోయాయని ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ చెప్పారు.

ముప్పయి మూడు కోట్లరూపాయల విలువచేసే పంటలు నాశనమయ్యాయని కూడా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలియచేశారు.

వర్షాలు విపరీతంగా కురుస్తున్నప్పటికి మెహ్‌సానా జిల్లాలో సహాయక చర్యలను, కమ్యూనికేషన్‌ల పునరుద్ధరణ కార్యక్రమాలను త్వరితగతిన నిర్వహించడానికి యావత్తు ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తంచేయడం జరిగిందని శ్రీ పటేల్ చెప్పారు.

విడవకుండా కురుస్తున్న వర్షాలవల్ల జిల్లాలో పంటలన్నీ దాదాపు మొత్తంగా దెబ్బతిన్నాయని ఆయన అన్నారు.

ఇద్దరు మంత్రులు శ్రీయుతులు మోతీభాయ్ చౌదరి, డాక్టర్ కేశవ్‌భాయ్ పటేల్ మెహ్‌సానాలో మకాంచేసి సహాయక కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

వరదలు చుట్టుముట్టిన ప్రాంతాలలో చిక్కుకొనిపోయిన ప్రజలను సురక్షిత ప్రదేశాలకు చేర్చడానికి ఆ జిల్లాలో సైనికులు, రాష్ట్ర రిజర్వు పోలీసులు తమ పడవలను వినియోగించారు.

ఎడతెగని వర్షాలవల్ల అహ్మదాబాద్ జిల్లాలో 500 గ్రామాలకుపైగా నష్టపోయాయని, గాంధినగర్ జిల్లాలో 75 గ్రామాలు దెబ్బతిన్నాయని శ్రీ పటేల్ చెప్పారు.

ఇళ్లు, పొన్న, ప్రత్తి పంటలు దెబ్బతిన్నాయి.

బీహార్‌లో తిరిగి వరదలు

పాట్నా, సెప్టెంబర్ 16— కోసీనదికి చెందిన కుడికాలువ గట్టుకు గండి పడడంతో వందలాది గ్రామాలు జలమయమయ్యాయి. ముఖ్యమంత్రి స్వగ్రామం అయిన బలూబిఘార్ కూడ వీటిలో వుంది. ప్రమాద సూచికను మించి ప్రవహిస్తున్న గంగానది మోఘిల్ జిల్లాలోని పెక్కు పల్లపు ప్రాంతాలను ముంచివేసింది.

గంగా, కోసి, బుర్హీ, గండక్ నదులలో వరదమట్టం మరింత పెరిగిపోవడంతో భాజీరియా పట్టణం, దాని చుట్టుప్రక్కల ప్రాంతాలలో విషమ పరిస్థితి ఏర్పడింది.

సోషలిస్టు భావాలు అలవరచుకోవలసిన ఆవశ్యకత

రెవిన్యూ శాఖ మంత్రి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 16— 20 అంశాల కార్యక్రమంలో యువకులకు శిక్షణ ఇవ్వడానికి ఇందిరా గాంధి కల్చరల్ అకాడమీ అధ్యర్యాన ఏర్పాటయిన శిబిరంలో ఆదివారం జరిగిన సభకు రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి అధ్యక్షత వహిస్తూ, సోషలిస్టు భావాలను యువకులు అలవరచుకొనడమేకాక, ప్రజలకు కూడా వాటిని అలవరచవలసిందిగా విజ్ఞప్తిచేశారు. ప్రజలను సంఘటితపరుస్తూ 20 అంశాల కార్యక్రమం అమలుజరపడంలో వారు నిమగ్నులయ్యేట్టు కృషిచేయవలసిందిగా యువకులను మంత్రి కోరారు.

ప్రారంభంలో అకాడమీ అధ్యక్షుడు శ్రీ జి. రాజేశ్వరరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. కొత్త కార్యక్రమాన్ని తక్షణం, ప్రయోజనకరంగా అమలుజరపవలసిన అవసరాన్ని శాసనసభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి తమ ప్రసంగంలో వివరించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ టి. వెంకట్రామయ్య, మాజీ మంత్రులు శ్రీ కె. వి. నారాయణరెడ్డి, టి.వి. రాఘవులు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్. రామగోపాల్ రెడ్డి కూడా ప్రసంగించారు.

పెట్రోలియం సరకుల పంపిణీ మెరుగుదలకు త్వరలో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16— వ్యవసాయదారులకు అవసరమయ్యే పెట్రోలియం సరకుల పంపిణీ పద్ధతిలో అవసరమైన మార్పులను సూచిస్తూ దాన్లే కమిటీ సమర్పించిన నివేదికపై కొద్ది వారాలలో ప్రభుత్వం నిర్ణయాలు గైకొనగలదని పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడిక్కడ పేర్కొన్నారు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వర్కర్ల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ నివేదికలో ప్రజలకు ప్రయోజనం కలిగించే సిఫార్సులను అమలు చేయడం జరుగుతుందని హామీనిచ్చారు.

వచ్చే సంవత్సరం డిసెంబరు నెలాఖరుకు బొంబాయి హైసుంచి 20 లక్షల టన్నుల పెట్రోలియంను మనం ఉత్పత్తి చేయగలమని, దీని ఫలితంగా విదేశీ మారక ద్రవ్యం అధికంగా ఆదా కాగలదని ఆయన అన్నారు.



విశాఖపట్నంలో రక్షణోత్పత్తి శాఖ మంత్రి శ్రీ రామ్‌నివాస్ మిర్ధా సైనికుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న దృశ్యం

ప్రొటోజన్ వ్యాధివల్ల పశువులకు అనర్థాలు

వ్యవసాయ విశ్వ విద్యాలయం వైస్-ఛాన్సలర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 16— ప్రొటోజన్ వ్యాధి మిశ్రమజాతి పాడి పశువులలో ప్రబలకుండా వుండేందుకు ఆ పశువుల పాలఉత్పత్తి పెంచేందుకు వాటికి ఇంజక్షన్ చేయడం అవసరమని రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలరు డాక్టరు పి. కృష్ణారావు అన్నారు.

గత శనివారంనాడు ఇక్కడ జరిగిన పశువైద్యుల సంఘ సమావేశంలో డాక్టరు కృష్ణారావు మాట్లాడుతూ మిశ్రమజాతి పశువులలో ప్రొటోజన్ వ్యాధి సోకుతున్నదని, ఇది దేశవ్యాప్తంగా వ్యాపించివున్నదని ఆయనపేర్కొన్నారు.

మిశ్రమజాతి పశువులకు ఈ వ్యాధి రాకుండా వుండేందుకు, వాటి పాడి పెరిగేందుకు రాష్ట్ర పశు సంవర్ధకశాఖ అధికారులు తీసుకొంటున్న వివిధ చర్యల గురించి డాక్టర్ కృష్ణారావు వివరించారు. గొర్రెల పెంపకం, కోళ్ళ పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి తగు సూచనలు చేయడానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం నిపుణులను నియోగిస్తున్నారని అన్నారు. ఈ నిపుణులు నిర్వహించే విధుల గురించి ఆయన ప్రస్తావించారు.

లాలుత వెటర్నరీ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కె. కోటయ్య ముఖ్య అతిథి. డాక్టర్ పి. కృష్ణారావు స్వాగత, చెప్పి పశువులకు సోకే వివిధ వ్యాధులపై పరిశోధనలు జరిపించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్‌కు విజ్ఞప్తిచేశారు. ఈ పరిశోధనవల్ల పాడి పరిశ్రమదార్లకు, ముఖ్యంగా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరగలదన్నారు.

సినాయ్ ఒప్పందంపై విమర్శకు రష్యా ప్రేరణ

ఈజిప్ట్ ప్రెసిడెంట్ సాదత్ ఆరోపణ

కైరో, సెప్టెంబరు 16— సినాయ్ సమస్యపై ఇజ్రాయెల్‌తో తాను కుదుర్చుకొన్న ఒప్పందానికి సిరియా, పాలస్తీనా వర్గాల వ్యతిరేకతను తమకు అనుకూలంగా తిప్పుకోవడానికి సోవియట్ యూనియన్ యత్నిస్తున్నదని ఈజిప్ట్ అధ్యక్షుడు సాదత్ నిన్న ఆరోపించారు.

ఈ నెల నాలుగవ తేదీన జెనీవాలో సంతకాలు చేసిన సినాయ్ ఒప్పందాన్ని ఇజ్రరిస్టుల అభిమతానికి తలఒగ్గి నిరాకరించబోనని సాదత్ స్పష్టం చేశారు.

ఈ ఒప్పందం అరబ్ ప్రజల పరాజయంగా చిత్రిస్తున్న విమర్శను రష్యా ప్రేరేపిస్తున్నదనేది స్పష్టం అని సాదత్ అన్నాడు.

సోవియెట్ యూనియన్ సూటిగా సాదత్ నిందించడానికిది గత రెండు వారాలలో రెండవ పర్యాయం.

సోవియెట్ యూనియన్‌తో గల 15 సంవత్సరాల మైత్రిసహకార ఒప్పందాన్ని రద్దు చేయవలసిందని పలువురు ఈజిప్టు నాయకులు గత ఆదివారం వాడు ప్రకటనలు చేశారు. అయినా రష్యాతో ఆ ఒప్పందాన్ని కొనసాగించడమే తన అభిమతమని సాదత్ అన్నాడు.

అయితే సోవియెట్ పెత్తనాన్నిమాత్రం సహించబోమని ఆయన అన్నాడు.

మేలిరకం లోహాలు తయారుచేసే మొదటి ఫ్యాక్టరీ

హైదరాబాద్‌లో 1979 నుంచి ఉత్పత్తి ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 16 — రాకెట్లు, మిసైలీలు, ఎలక్ట్రానిక్స్, ఎయిరోనాటిక్స్, అణుశక్తి ఉత్పత్తి యంత్రాలను తయారుచేయడంలో ఉపయోగపడే మేలిరకం లోహాలను తయారుచేసే ఫ్యాక్టరీని హైదరాబాద్‌లో నిర్మిస్తున్నారు.

40 కొట్ల రూపాయల విలువచేసే 2750 టన్నుల మేలిరకం లోహాలను ప్రతి సంవత్సరం ఈ ఫ్యాక్టరీ తయారుచేస్తుంది. దేశరక్షణ ప్రాజెక్టుగా నెలకొల్పే ఈ ఫ్యాక్టరీ 1979 నుంచిఉత్పత్తి ప్రారంభిస్తుందని మిశ్రధాతునిగమ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు డాక్టర్ ఆర్. వి. తమహన్‌కర్ నిన్న ఇక్కడ చెప్పారు.

దేశంలో ఇట్టి మేలిరకం లోహాలను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలలో యిదే మొదటిదవుతుంది. "అధునిక పరిశ్రమలు సత్వరం పెంపొందడానికి మేలిరకం లోహాలు" అనే అంశంపై ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్సు ఆంధ్రప్రదేశ్ శాఖ ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం వెల్లడించారు. డాక్టరు విశ్వేశ్వరయ్య జన్మదినోత్సవం సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటయింది.

ప్రింటింగ్ ఇంక్ తయారుచేసే ఆరు పెద్ద సంస్థలపై ఆంక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16— ముద్రణ పనులకు ఉపయోగించే సిరా ధరలను ఉమ్మడిగా అప్పుడప్పుడు నిర్ణయించడం లేదా పెంచడంవంటి పద్ధతులను తక్షణం ఆపివేయవలసిందిగా గుత్తవాణిజ్య పద్ధతుల నిరోధక కమిషన్ దేశంలో ఈ రకం సిరాని తయారుచేసే ఆరు పెద్ద సంస్థలను ఆదేశించింది.

ఈ ఉత్తర్వులు వర్తించే సంస్థలు ఇవి: గాంజెస్ ప్రింటింగ్ ఇంక్సు ఫ్యాక్టరీ, జె. బి.ఎ. ప్రింటింగ్ ఇంక్సు, రెయిన్‌బో ఇంక్సు, వార్నిష్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ, హుగ్లీ ఇంక్సు కంపెనీ, యునైటెడ్ ఇంక్సు, వార్నిష్ కంపెనీ.

ఈ కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ జె. ఎల్. నయిన్; సభ్యులు—డాక్టరు హెచ్. కె. పరంజపె, శ్రీ హెచ్.ఎమ్. దూలా. వ్యాపారస్తులకు లేదా ఖాతాదార్లకు ఎట్టి రాయితీకాని, తగ్గింపుల వంటివికాని వాడుకొనే మొత్తం సిరా ప్రాతిపదికన ఒకసారికాని, కొంతకాలంపాటుకాని ఇవ్వవద్దనికూడా ఆ సంస్థలను ఈ కమిషన్ ఆదేశించింది.

అయితే అందరు డీలర్లకు ఒకే పద్ధతిలో కమిషన్ ఈ కంపెనీలు ఇవ్వడానికి కమిషన్ అనుమతించింది. కాని, ఈ ఒకే రేటు కమిషన్‌ను ఈ సంస్థలన్నీ కలిసి ఉమ్మడిగా నిర్ణయించరాదు.

ప్రత్యేకంగా ఒక వినియోగదారుని కోసం తయారుచేసే ప్రత్యేక సిరాల ధరలను ఒకే పద్ధతిలో నిర్ణయించడం సాధ్యంకాదు గనుక ఈ విషయమై యీ ఉత్తర్వులు కమిషన్ ఎట్టి ఆదేశం ఇవ్వలేదు.

స్టాండర్డు సిరాల ధరల జాబితాలను, ధరలలో యిచ్చే తగ్గింపు జాబితాలను ఈ ఉత్తర్వు అమలులోకి వచ్చిన తేదీ నుంచి మూడు నెలలలోగా దాఖలు చేయవలసిందిగా ప్రతివాదులయిన ఆ ఆరు సంస్థలను కమిషన్ ఆదేశించింది.

ఆ సంస్థలకు ఈ సంవత్సరం ఫిబ్రవరి 12న విచారణ నోటీసు కమిషన్ పంపించింది. దర్యాప్తుల శాఖ (ఇన్‌వెస్టిగేషన్) డైరెక్టరు శ్రీ ఆర్. డి. సక్సేనా దర్యాప్తు జరిపి, కమిషన్‌ముందు విచారణ జరిపారు. ఆ సంస్థల తరపున సుప్రీం కోర్టు ఫీనియర్ న్యాయవాదులలో ఒకరయిన శ్రీ జి. ఎల్. సంఘి వాదించారు.

ఆ సంస్థలపై ప్రధాన ఆరోపణలు ఇవి: ధరలలో రకరకాల తగ్గింపులు ఇస్తూ ముద్రణ పనులకు ఉపయోగించే సిరాల ధరలను ఆ కంపెనీలు ఒకేలేదీన లేదా కొంచెం ముందుగానో ఆ తరువాతనో, ఉమ్మడిగా పెంచుతున్నాయి. ఈ పద్ధతులు వాణిజ్యంలో వివక్షతలుగా తయారయి, దేశంలో ముద్రణ పనులకు ఉపయోగపడే సిరాల సప్లయి అమ్మకాలలో పోటీని నిరోధిస్తున్నాయని ఇన్‌వెస్టిగేషన్స్ శాఖ డైరెక్టరు వాదించాడు.

నత్రజని ఎరువుల ఉత్పత్తి పెరుగుదల

అధికార ప్రకటన వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16— 1975—76లో ఇంతవరకు దేశంలో నత్రజని ఎరువుల ఉత్పత్తి కిందటి సంవత్సరం ఉత్పత్తి అయిన వాటికంటే 83,000 టన్నులు ఎక్కువగా వున్నాయని అధికార ప్రకటన తెలుపుతున్నది.

కిందటి సంవత్సరం ఏప్రిల్‌నుంచి ఆగస్టు వరకు 4,37,000 టన్నుల నత్రజని ఎరువులు ఉత్పత్తికాగా, ఈ సంవత్సరం అదేకాలంలో 5,20,000 టన్నులు ఉత్పత్తి అయ్యాయి. ముఖ్యంగా ప్రభుత్వ రంగంలోని ఎరువుల కర్మాగారాలు ఈ సంవత్సరంసంతృప్తికరంగా పనిచేశాయి. ఈ యూనిట్లలో ఈ సంవత్సరం 55,000 టన్నుల ఎరువులు అధికంగా ఉత్పత్తి అయ్యాయి—అనగా ఉత్పత్తి 25 శాతం పెరిగింది.

ప్రభుత్వరంగంలోని కర్మాగారాలు, సహకార సంఘాల నిర్వహణలోని కర్మాగారాలన్నింటితో కలసి ఈ సంవత్సరం ఆగస్టులో 1,24,000 టన్నుల నత్రజని ఎరువులు ఉత్పత్తి అయ్యాయి.

కిందటి సంవత్సరం ఆగస్టులో 82,200 టన్నులు ఉత్పత్తి అయ్యాయి.

ఈ సంవత్సరం జులైలో 1,07,700 టన్నుల నత్రజని ఎరువులు ఉత్పత్తి అయ్యాయి.

ప్రభుత్వ రంగంలోని సింద్రి, నంగల్, గోరఖ్‌పూర్, రూర్కేలాంటి కర్మాగారాలు, ప్రయివేటు రంగంలోని వారణాశి, బరోడా, విశాఖపట్టణంవంటి కర్మాగారాలు ఆగస్టు నెలకు నిర్దేశించిన లక్ష్యంకంటే ఎక్కువ ఎరువులు ఉత్పత్తిచేశాయి.

మెరుగయిన నిర్వాహణ పద్ధతులు, యజమానులకు, కార్మికులకు మధ్య ప్రశంసనీయమయిన సంబంధాలు, యూనిట్లకు విద్యుచ్ఛక్తి అధికంగా లభించడం—ఇవన్నీ ఈ సంవత్సరం అధికోత్పత్తికి తోడ్పడ్డాయి. నంగల్‌కు కేటాయించిన పూర్తి కోటా విద్యుచ్ఛక్తి ఇప్పుడు సరఫరా అవుతున్నది. ఫలితంగా ఆ కర్మాగారం నూటికి నూరు శాతం ఉత్పత్తి శక్తిమేరకు పనిచేస్తున్నది.

ఇప్పుడున్న యూనిట్లలో ఈ సంవత్సరం 15 లక్షల టన్నుల నత్రజనిఎరువులు ఉత్పత్తి అవుతాయని అంచనా. కడచిన సంవత్సరం దేశంలో ఉత్పత్తి అయిన నత్రజని ఎరువుల కంటే ఇది 30 శాతం ఎక్కువ అవుతుంది.

దేశంలో పౌష్టిక ఆహార లోపం

కొనసాగుతున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థనివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16— దేశంలో మరణాలు, అనారోగ్యం రేట్లు ఎక్కువగా వుండడానికి ప్రధాన కారణాలలో ఒకటైన పౌష్టికాహారలోపం యింకా విస్తృతంగా కొనసాగుతున్నది.

వ్యవసాయ, విద్య, సాంఘికసంక్షేమ మంత్రిత్వ శాఖలు ప్రారంభించిన పౌష్టికాహార సప్లయి కార్యక్రమాలు, ప్రపంచ ఆహార కార్యక్రమం సమితి శిక్షణసంక్షేమ నిధుల సహకారంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రారంభించిన కార్యక్రమాల ప్రభావం దేశంలోని ఆహార కర్మీదారులు సృష్టించిన సమస్యపై చెప్పుకోతగినంతగా లేదు.

వరదలు, దుర్భిక్షం, 1974-75 సంవత్సరంలో ధరలు పెరుగుదలవల్ల ఆహార కొరతవల్ల ఈ ప్రాంతంలో పౌష్టికాహార లోపం ఏర్పడిందని, ఆరోగ్య సేవ సన్నగిల్లడం తీవ్రమైనాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయ ఆసియా కార్యాలయం ఇటీవల తెలియచేసింది.

భూమిపై ఒత్తిడి ఎక్కువకావడం, పలు పంటలకు దారితీయడం, భూ సారం తగ్గడం, మొత్తం జాతికి పౌష్టికాహార లోపం జరుగుతున్నది. పౌష్టికాహార లోపం అంటు వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతున్నది. అందువల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతున్నది. పిల్లలలో ఆటలమ్మ, ఉదరకోశ వ్యాధులవల్ల మరణాలశాతం ఎక్కువకు పౌష్టికాహార లోపం కారణమని ఆ కార్యాలయం తెలియచేసింది.

రొట్టెకు ధర నిర్ణయిస్తూ గవర్నరు ఉత్తర్వు

హైదరాబాద్, సెప్టెంబర్ 16— రాష్ట్రంలో రొట్టె అమ్మకాలకు గరిష్ట ధర నిర్ణయిస్తూ గవర్నరు ఉత్తర్వుజారీచేశారు.

1975 ఆంధ్రప్రదేశ్ రొట్టె (ధరల కంట్రోల్) ఉత్తర్వు ప్రకారం 400 గ్రాముల గోధుమరొట్టె 1.20 రూపాయలకు మించి అమ్మరాదు.

టెండరు నోటీసు

Roc. No. 157/75 Dt. 13-9-75

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా దువ్వ గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారు లేక వారి అనుమతిపొందిన వారు ది. 25-9-75 వ తేదీ సా॥ గం. 4-00 ల వరకు ఈ దిగువ అయిటములకు సీలుపెండర్లు తీసుకొనెదరు. మరియు అదేరోజు సాయంకాలము గం. 4-30 లకు సదరు పెండర్లు తెరువబడును. ఇతర వివరములు తెలుసుకొనదలచిన వారు కార్యాలయము పనిచేయుకాలమందు అనగా గం. 10-00 ల నుండి సా॥ గం. 5-00 ల లోపున తెలుసుకొనవచ్చును.

వ. నెం.	అయిటము వివరము	చెల్లింపవలసిన ధరావతు
1.	12", 18", 24" డయామీటరుగల సిమెంటు తూరలు కాలర్లతో సహా సప్లయిచేయుట గవర్నమెంటు అప్రూవుడు ధరములు అమలులో యున్న ఆర్డరు కాపీలు జతపరచవలయును	రు. 250/-
2.	A, B కాను నిర్వేధాళ్ళ సప్లయి చేయుట	50/-
3.	ఎంబాయతీ చెట్లకు సెంబర్లు వేయుట	25/-
4.	రు. 47,000/- లు విలువగల వివిధ రోడ్ల పనులు చెడువు నూటికి (5%) మరమ్మతు పనులు చేయుటకు	రు. 5/- లు

(సం) యం. వీరరెడ్డి,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

అగ్రికల్చరల్ మార్కెటు కమిటి, మచిలీపట్నం

టెండరు నోటీసు

మచిలీపట్నం అగ్రికల్చరల్ మార్కెటు యార్డులో ఈ దిగువ సదహరించిన పనులుచేయుటకు వేరువేరు సీలువేసిన పెండర్లు వి.డబ్ల్యు.డి. ఆర్&బి. పబ్లిక్ హెల్త్. జిల్లా పరిషత్తు కంట్రాక్టర్లనుండి తేదీ 16-10-75 మధ్యాహ్నం 2.00 గంటల వరకు అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ సెక్రటరీ వారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని మార్కెటు కమిటీ కార్యాలయంవద్ద తీసుకొనబడును. అదేరోజున 3-00 గంటలకు సదరు పెండర్లు అప్పటికి హాజరైయుండు పెండర్లు పెండరుదార్ల లేక వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరము	పని పేరు	పని విలువ	పని పూర్తి కాలము	ఇంజనీరు అంచనా	పెండరు ఫారము వెల	బయానా డిపాజిట్	పెండరు పాడు కాలము
			రు.		రు.	రు.		
1.	అక్షసు ప్లాట్‌ఫారము	నెం I	22,327/-	2నెలలు	558/-	20/-		
2.	-డిటో-	నెం II	22,327/-	2నెలలు	558/-	20/-		
3.	కాంటీను భవనము	పార్టు ఎ.	42,000/-	3నెలలు	1050/-	35/-		
4.	-డిటో-	పార్టు బి.	17,000/-	2నెలలు	425/-			
5.	రైతుల విశ్రాంతి భవనము	పార్టు ఎ.	39,000/-	3నెలలు	975/-	35/-		
6.	-డిటో-	పార్టు బి.	17,500/-	2నెలలు	438/-			

పెండరు షెడ్యూలు ది. 8-10-75 నుండి 10-10-75 వరకు పై సదహరించిన సొమ్ము చెల్లించి అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ. మచిలీపట్నం ఆఫీసు పనిచేయు దినములో ఉదయం 11-00 గంటలనుండి సాయంత్రం 4-00 గంటల వరకు పొందవచ్చును. పెండరు షెడ్యూలు కొన్ని బరీదు ఎట్టిపరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు.

మిగతా వివరములను పై కార్యాలయము పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పిన్నింటి పమిడేశ్వరరావు, చైర్మన్, అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ, మచిలీపట్నం

యం. ఎ. రహీం, సెక్రటరీ, అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ, మచిలీపట్నం

నావల్ ప్రాజెక్టు

విశాఖపట్నం

నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం సందలి లిఫ్టింగ్ నెం. 17లో దిగువ పనులు చేయుటకు డైరెక్టరు జనరల్ నావల్ ప్రాజెక్టు, విశాఖపట్నం—14 వారు ది. 25-9-75 తెదీన డాక్యుమెంట్లు ఇచ్చుటకు విడివిడిగా ధరభాస్తులు కోరబడుచున్నవి.

1. వేక్యూమ్ ఇంప్రిగ్నేషన్ ప్లాంట్ యొక్క డిజైన్, సప్లయి మరియు ఇన్‌స్టలేషన్ ఎస్టిమేట్ మొత్తం రు. 0.50 లక్షలు.

2. పెస్టు స్టాండ్‌లకు పవర్ డ్రైవర్ లిఫ్టింగ్ టేబుల్స్‌డిజైన్ తయారీ మరియు సరఫరాచేయుట. ఎస్టిమేటు మొత్తం రు. 1.63 లక్షలు.

డైరెక్టర్ జనరల్ నావల్ ప్రాజెక్టు, విశాఖపట్నం—14 వారియొక్క అప్రూవుడ్ లిస్టులోలేని కంట్రాక్టరులు వారి ధరభాస్తులతోపాటు ఇతర డిపార్టుమెంటులో నమోదు కాబడిన వాటియొక్క ఋజువిత్రా, ఇటీవల ఐ.టి.సి.సి. సర్టిఫికెట్లు మరియు గత మూడు సంవత్సరములలో చేసిన పనులయొక్క వివరములు (ఇంక్లూడింగ్ క్రెడెన్షియల్స్) ఏ అధికారి అధ్యర్యంలో పనిచేసినది. ఆ అధికారియొక్క హోదా మరియు పేరుకూడా తెల్పుతూ ఉన్న పత్రములు దాఖలు చేయవలెను.

వివరములకు ది. 17-9-1975 ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి.

davp-681(40)/75.

ఆంధ్రప్రదేశ్ ఫారెస్టు డిపార్టుమెంటు

కాకినాడ ఫారెస్టు డివిజన్

టెండరు నోటీసు

సుడికొండ టేకు ప్లాంటేషన్స్‌నుండి 2,000 Cmt. టేకు టింబరును మరియు రాజవొమ్మంగి సెక్షన్ ఏలేశ్వరము మరియు ఇతర రేంజిలయొక్క కూపులనుండి రాజమండ్రి గవర్నమెంటు సామిల్లు యార్డు (రవశేశ్వరం)కు టింబరు మరియు ఫెరుఉడ్ విడివిడిగా రవాణా చేయుటకు లోడింగు మరియు అన్‌లోడింగ్ చార్జీలు మినహాయించి cmt కు రేటు

2. రాజఒమ్మంగి సెక్షన్-కూపులనుండి చెరుకుపాలెం డిపోకు రవాణా

3. రాజఒమ్మంగి సెక్షన్ కూపులనుండి ధవళేశ్వరం గవర్నమెంటు టింబరు డిపోకు రవాణా చేయుట

4. మారెడుమిల్లి సెక్షన్ కూపులనుండి 2 కి.మీ. దూరంలోగల మారెడుమిల్లి డిపోకు రవాణా

5. వెదుల్లకార్ V నుండి అడ్డకగోర్ డిపో

పెండరుతోపాటుగ 500/- ఎర్నెస్టు మని డిపాజిట్టుగా చలాన "ఇ ఎం.డి. రెమిటెన్సెస్ రెస్పాండింగ్ క్రెడిట్ టు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్, కాకినాడ" హెడ్ అనే అకౌంటును పంపాలి.

గెలుపొందిన పెండరుదారు పైన పేర్కొనబడిన సరఫరాల ఫేరదు దాండ్ పూర్తిచేయవలెను.

దిగువ సంతకందారు ఏ పెండరునైనా తన అన్ని పెండర్లను ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కలిగియున్నారు.

పెండరుదారుల సమక్షమున ది 20-9-75 సాయంత్రం గం. 3-15 లకు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్, కాకినాడ తన వారిచే అనుమతి పొందిన అధికారిచేగాని పెండర్లు తెరువబడును.

(సం) ఎస్. ఎం. మదారుద్దీన్,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్,
కాకినాడ డివిజన్, కాకినాడ.
ది. 3-9-75

1102/Advt/75/ 11/9/75

యాత్రా కేంద్రాల అభివృద్ధి ఆవశ్యకత: ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 16— చారిత్రక స్మారక చిహ్నాలను, కనులకు విందుచేసే ప్రకృతి దృశ్యాలు వున్న ప్రదేశాలను పూర్తిగా పినియోగించగలిగితే రాష్ట్రాన్ని యాత్రికులకు ఆహ్లాదం కలిగించే సుందర వనంగా మార్చవచ్చునని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడ అన్నారు.

పునర్నిర్మితం అయిన రాష్ట్ర యాత్రా పరిశ్రమ అభివృద్ధి కేంద్రం మొదటి సమావేశానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవంచేస్తూ, దేశంలోని యాత్రా కేంద్రాల పటంలో ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన ప్రాముఖ్యం యింతవరకు రాలేదని అన్నారు.

యాత్రా కేంద్రాలుగా, ఆకర్షణీయంగా అభివృద్ధి చేయదగిన పెక్కు ప్రదేశాలు రాష్ట్రంలో కలవని ముఖ్యమంత్రి పేర్కొంటూ, యాత్రా పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం యికముందు కూడా శక్తివంచనలేకుండా సహాయపడుతుందని వివరించారు.

యాత్రా పరిశ్రమ అభివృద్ధికై అవిరళ కృషిచేయవలసిందిగా హోటళ్ళ యజమానులను, వాహనాల యజమానులను, ప్రయాణసౌకర్యాల ఏజంట్లను, ఈ పరిశ్రమను సందర్శించిన ఇతరులను ముఖ్యమంత్రి కోరారు.

టూరిజం శాఖ మంత్రి డాక్టరు సిహెచ్. దేవానందరావు అంతకుముందు సభ్యులకు స్వాగతంచెబుతూ, విదేశీ ద్రవ్యం ఇతోధికంగా సముపార్జించడానికే కాక వివిధ దేశాలమధ్య పరస్పర అవగాహన, సద్భావం పెంపొందడానికి వీలుగా ఇంకా ఎక్కువమంది యాత్రికులను రాష్ట్రానికి ఆకర్షించడానికి కొయశక్తుల కృషి జరుగుతున్నదన్నారు.

దక్షిణాది ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌లో ఆహ్లాదం కలిగించే ప్రకృతి దృశ్యాలు, ప్రాచీన దేవాలయాలు కలవని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అందమయిన దేవాలయాల వంటివి మరెక్కడా కానరావని, వాటిలో కనిపించే శిల్పసౌందర్యం, ప్రాచీన స్మారక చిహ్నాలు, చారిత్రక స్థలాలు, అడవులు గతంలో మనవారు సాధించిన ఘన విజయాలను చాటురాయని మంత్రి చెప్పారు.

టూరిజంశాఖ డైరెక్టర్ శ్రీ మహారాజ్ ఖాన్ ప్రసంగిస్తూ యాత్రికులకు సహాయపడడానికి బేగంపేట విమాన కేంద్రంలో ఒక విచారణ, అహ్వాన కార్యాలయం ఏర్పాటయిందన్నారు. హైదరాబాద్, సికిందరాబాద్ స్టేషన్లలో ఇంకా రెండు కేంద్రాలు త్వరలో ఏర్పాటవుతాయంటూ, విదేశీయాత్రికులను ఇతోధికంగా ఆకర్షించడానికి వీలుగా ఇంకా కొన్ని వన్యమృగ సంరక్షణ కేంద్రాలను అభివృద్ధి చేయడం అవసరం అని పేర్కొన్నారు

అక్టోబరు 2న ఇళ్ల స్థలాల పంపిణీకి సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 16— జంటనగరాలలో ప్రభుత్వ భూములను అక్రమంగా అక్రమించుకున్నవారిని తొలగించడానికై కోర్టులలో చాలకాలంగా పరిష్కారం కాకుండా వున్న కేసులను త్వ

కొల్లేరు ప్రాంతంలో రహదారిసౌకర్యాలకల్పన

పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ వెంకట్రావు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

పెద్దయెడ్లగాడి, సెప్టెంబరు 16— కొల్లేటి ప్రాంతం అభివృద్ధిలో భాగంగా పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన అయిదు రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని మంత్రి శ్రీ చనమోలు వెంకట్రావు నేటి సాయంత్రం ఇక్కడ హామీ ఇచ్చారు.

కొలవపూడి—ఆకివీడు రోడ్డు, ఆకివీడు—గణపవరం రోడ్డు, సిద్ధాంతం పెదయెడ్లగాడిరోడ్లు వీటిలోవున్నాయి.

మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఏన్నమనేని కోటేశ్వరరావుతో కలిసి శ్రీ వెంకట్రావు నిన్న సాయంత్రం సుమారు రెండుగంటలపైగా లాంచీలో కొల్లేటి సరస్సు నీటి పారుదల పరిస్థితిని పరిశీలించారు.

చంద్రయ్య డ్రెయిన్ కొనసాగింపుగా పెదయెడ్లగాడినుంచి ఉప్పుటేరు వరకు కాల్వ త్రవ్వితే ముంపు నివారణ సాధ్యమవుతుందని, ఈ కార్యక్రమాన్నివెంటనే చేపట్టాలని శ్రీ వెంకట్రావు సూచించారు. అభివృద్ధిచెందిన ప్రాంతంగా పేరుపడిన కృష్ణా జిల్లాలో వున్నప్పటికీ, విద్యుచ్ఛక్తి, రహదారి సౌకర్యం లేక కొల్లేటి ప్రాంతం ఎంతో వెనుకపడివున్నదని మంత్రి అన్నారు.

కొల్లేటి ప్రాంతం సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి స్థానికులు సహకరించాలని, మురుగు కాల్వలలో తూడు తొలగించే కార్యక్రమంలో తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గూడూరులో పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు శంకుస్థాపన జరిపినప్పటి ఫొటో. ప్రసంగిస్తున్నవారు జిల్లా కలెక్టర్ శ్రీ సి. అర్జునరావు

మడిబాక గ్రామంలో పాఠశాలకు భవనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, సెప్టెంబరు 16— చిత్తూరు జిల్లాలోని తొట్టంబేడు సమితికి చెందిన మడిబాక గ్రామంలో పాఠశాల భవనానికి ఇటీవల శాసనసభ్యులు శ్రీ ఎ. దశరథరామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ డి. బత్తిరెడ్డి అధ్యక్షతవహించారు.

శిథిలావస్థలో వున్న పాఠశాలకు గ్రామస్థులు ఉదారంగా విరాళాలు వసూలు చేసి, సమితి సహాయంతో సుమారు 25 వేల రూపాయల వ్యయంతో ఈ భవనం నిర్మించుకున్నారు. ఇందుకు భక్తులు వారిని అభినందించారు.

సభలో బి.డి.ఓ శ్రీ బి. లక్ష్మణరెడ్డి కూడా ఉపన్యసించారు. తొలుత పంచాయతీ సర్పంచ్ శ్రీ రాయపనేని రాజగోపాలనాయుడు స్వాగతం పలికారు. చివరిలో భవన నిర్మాణ కార్యకర్త శ్రీ ఆర్. ఆదెయ్య వందన సమర్పణం చేశారు.

ఇద్దరు స్టేషన్ మాస్టర్ల సస్పెన్షన్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 16— పార్సెళ్ళను బుక్ చేయడంలో కొన్ని పార్టీలపట్ల పక్షపాతం చూపారన్న ఆరోపణపై మహబూబాబాద్, మరిపెడ స్టేషన్ మాస్టర్లను సస్పెండ్ చేసినట్టు రైల్వే శాఖ నేడొక ప్రకటన చేసింది.

కాకినాడ వార్తలు

సంస్కృత పాఠశాల వార్షికోత్సవం

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

కాకినాడ, సెప్టెంబరు 16— మొన్న స్థానిక శ్రీ రెడ్డి వీరాజు సంస్కృత పాఠశాల వార్షికోత్సవం జగన్నాథపురం శివాలయంలో జరిగినది. శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు వ్యవస్థాపకులు శ్రీ నక్కా సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ ఆకెళ్ళ శేషాద్రి శాస్త్రి నివేదికను సమర్పించారు. జిల్లా పరిషత్ ఉప కార్యదర్శి శ్రీ గండికోట విశ్వనాథం సభను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రముఖ పండితులు శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలశాస్త్రులును మాజీ పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ పుట్టా వెంకట రమణమూర్తి సూతన వస్త్రాలతో సన్మానించారు.

శ్రీ కొల్లూరి శ్రీరామమూర్తి అవధాని వేదాశీస్సులు. శ్రీ దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి, శ్రీ ఆకెళ్ళ వెంకటేశ్వరశర్మ పద్యాలు చదివారు.

సర్వశ్రీ మల్లాది వెంకట రామయ్య, సామవేదం శ్రీరామమూర్తి, కొల్లూరి కృష్ణమూర్తి శాస్త్రి మాట్లాడారు.

శ్రీ రెడ్డి వెంకటరావు, శ్రీ రెడ్డి ఆదినంద సంఘం అధ్వర్యాన హెడ్మాస్టరు శ్రీ ఈశంకి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన ఇటీవల సభ జరిగినది.

సర్వశ్రీ తానింకి వెంకటరత్నం, కె. వి. రమణరావు, బి. మల్లేశ్వరరావు, శ్రీమతి వి. రత్నమ్మ మాటాడారు.

వరద బాధితుల సహాయార్థం నెహ్రూ బాలానంద సంఘం సభ్యులు ఉపాధ్యాయులు కొంత నిధిని వసూలుచేసి పంపడానికి నిర్ణయించారు.

మూర్తి విద్యార్థులకు యోగ్యతా పత్రాలను బహూకరించారు. శ్రీ కందుకూరి చిన రామచంద్రమూర్తి వందన సమర్పణం చేశారు.

కాకినాడలో రాష్ట్రస్థాయి హాకీ పోటీలు

26 నుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, సెప్టెంబరు 16— తూర్పు గోదావరిజిల్లా క్రీడామండలి అధ్వర్యంలో కాకినాడలో రెండవ రాష్ట్రస్థాయి గ్రామీణ హాకీ టోర్నమెంటు సెప్టెంబరు 26 వ తేదీ నుంచి 28 వ తేదీవరకు జరుగునని. రాష్ట్రంలోని వివిధజిల్లా క్రీడా మండలుల కార్యదర్శులు తమ జిల్లాలనుంచి ఎంట్రీలను ఈనెల 21 వ తేదీలోగా పంపాలని. తమతమ జిల్లాలనుంచి బయలుదేరే టీముల వివరాలు కూడ ఈనెల 21 వ తేదీలోగా తెలియచేయాలని జిల్లా క్రీడా మండలి గౌరవ కార్యదర్శి, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. వెంకట రమణారెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

మహిళలకు ఆటలపోటీలు

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలోని మహిళలకు జిల్లాస్థాయిన గేమ్సు మరియు స్పోర్ట్సులలో అక్టోబరు ఒకటి, రెండు తేదీలలో జిల్లా క్రీడామండలి పోటీలు నిర్వహించనున్నట్టు మండలి కార్యదర్శి, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. వెంకటరమణారెడ్డి తెలియచేశారు.

గేమ్సులో బాస్కెట్‌బాల్, కబడ్డీ, కోకో, హాకీ, షటిల్ బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ వాలీబాల్ జిమ్నాస్టిక్స్ అథ్లెటిక్స్‌లో 100 మీటర్లు 400 మీటర్లు పరుగులు, లాంగ్‌జంప్, హైజంప్ మొదలగువాటిల్లో పోటీలు వుంటాయని. ఎంట్రీలు ఈనెల 30వ తేదీలోగా పంపాలని అయన తెలియచేశారు.

సరసరావుపేటలో రైలు ప్రయాణికులకు సౌకర్యాలకోసం విజ్ఞప్తి

సరసరావుపేట, సెప్టెంబరు 16—సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ కె. ఎస్. రాజన్ ఇటీవల గుంటూరు జిల్లా సరసరావుపేటకు వచ్చిన సందర్భంగా సరసరావుపేట రోటరీక్లబ్బు అధ్యక్షులు శ్రీ కె. రాజేంద్రప్రసాద్, కార్యదర్శి శ్రీహరిరావు, ఇతర సభ్యులు ఆయనను కలుసుకొని రైలుస్టేషనులో ప్రత్యేక విశ్రాంతి మందిరాన్ని నిర్మించవలసిని కోరారు.

సరసరావుపేటనుంచి ఉదయం 11-40 గంటలకు బయలుదేరే రైలుకు కృష్ణా ఎక్స్‌ప్రెస్ కనెక్షన్ వున్నప్పటికీ, ఒక్కొక్కసారి ఆలస్యమై అది అందడం లేదని, అలా జరగకుండా చూడవలసిని. దూసకొండపైపుకు వెళ్ళే ప్రయాణికులకు ఉదయం 9-30 గంటల తరువాత సాయంత్రం 6-45 గంటలలోపున రైలు సౌకర్యం లేనందున ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారని. కనుక 257 వ నెంబరు రైలును దూసకొండవరకు నడపవలసిని కూడా వీరు సూచించారు.

సరసరావుపేట రొటేరియన్ శ్రీ ఎస్. ఎస్.వి. అప్పారావు నాయకత్వాన స్థానిక రైలు స్టేషన్‌లో టిక్కెట్టు లేని రైలు ప్రయాణికులను పట్టుకొనడంలో రైల్వే సిబ్బందికి సహాయం చేశారు. డివిజనల్ కమిషనర్ సూపరింటెండెంటు శ్రీ ఎం. ఎస్. ఉర్సు రోటరీ వలంటరీ ప్యాడ్‌కు సహకరించారు.

వర్ణాంతర వివాహం

హైదరాబాద్, సెప్టెంబరు 16—స్థానిక అమీర్‌పేట ప్రకృతి చికిత్సాలయంలో 11వ తేదీన డాక్టరు డి. నాంబశివరావును డాక్టరు ఇందురేఖకు వర్ణాంతర, రాష్ట్రాంతర వివాహం శ్రీ ప్రభాకర్‌జి అధ్యక్షతన జరిగినది. మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, సర్వశ్రీ జె.వీరస్వామి, టి.వి. నారాయణ, లచణం, మల్లికార్జునరావు, డి.జి.రామారావు, డాక్టరు వెంకటరావు, శ్రీమతి చె. సీతామహారి ప్రభృతులు మాట్లాడారు.

యు.పి.ఎస్.సి. పరీక్షలకు ఉచిత శిక్షణ కేంద్రం

షెడ్యూల్‌కులాల, తెగల అభ్యర్థులకు త్వరలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 16— యు. పి. ఎస్. సి. నిర్వహించే పరీక్షలలో షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన అభ్యర్థులకు శిక్షణ ఇచ్చే కేంద్రానికి సంబంధించిన ఒక పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిందని హరిజన, గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఉస్మానియా యూనివర్శిటీ, ఇంగ్లీషు భాషకు సంబంధించిన కేంద్ర సంస్థ సహకారంతో ఈ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్టు అయన నిన్న సాయంత్రం విలేకరుల సమావేశంలో తెలియచేశారు.

ఈ సంవత్సరం 30 మంది అభ్యర్థులను ఈ శిక్షణ కేంద్రంలో చేర్చుకుంటారు. వీరిలో 25 మంది షెడ్యూల్‌కులాలకు చెందినవారు. మిగిలిన అయిదుగురు షెడ్యూల్డు తెగలకు చెందిన వారు వుంటారు. ఈ కేంద్రాన్ని ఈ సంవత్సరం అక్టోబరులో ప్రారంభిస్తారు. ఈ కేంద్రంలో చేరే అభ్యర్థులకు లిఖితపరీక్ష నొకదానిని నిర్వహించి దాని ప్రాతిపదికగా చేర్చుకొనడం జరుగుతుంది.

29 సంవత్సరాల వయస్సు కలిగిన సెకండ్ క్లాసు గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఇందుకు అర్హులు. అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు. పిష్టాతులైనవారు అభ్యర్థులకు శిక్షణ ఇస్తారు.

పొదతాడివాడలో మల్టీపర్పస్ కోపరేటివ్ సొసైటీ పారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, సెప్టెంబరు 16 — ఇక్కడికి 5కిలోమీటర్ల దూరాన వున్న భీమునిపట్నం తాలూకా పొదతాడివాడ గ్రామంలోని మల్టీపర్పస్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ పథకానికి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శ్రీ కె. జయధారతరెడ్డి గత11న ప్రారంభోత్సవం చేస్తూ సామాన్యుని ఆర్థిక అభ్యున్నతి సాధించడానికి కృషిచేసేవారికి నాయకత్వం వహించడానికి ఉత్తమనాయకుడు ఒక్కడయినా వుండడం అవసరం అని అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ సాగి సీతారామరాజు అధ్యక్షత వహించారు విజయనగరం జేసీస్ సంస్థ పొదతాడివాడ గ్రామాన్ని దత్తత చేసుకున్నందున ఆ గ్రామానికి ఉత్తమనాయకత్వం లభ్యం అయినందుకు జిల్లాకలెక్టర్ శ్రీ జయధారతరెడ్డి హర్షం ప్రకటిస్తూ గ్రామం సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయడం అవసరం అని అన్నారు.

తొలుత కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి కార్యదర్శి శ్రీఎస్. రామరాజు తమ స్వాగతోపన్యాసంలో పొదతాడివాడ గ్రామంలోని బహూర్థ సాధక సహకార పరపతిసంస్థ చరిత్ర, దీనిద్వారా జరిగిన కృషి సాధించిన ప్రగతి ఫలితాలగురించి వివరించారు. తరువాత శ్రీ జి.సూర్యనారాయణ (రిటైర్డ్ టీచరు) శ్రీ ఎం. పి. వీరభద్రరావు (బ్యాంకి డెవలప్‌మెంట్ ఆఫీసర్) శ్రీ కె.అప్పుడుదొర (ఎం.ఎల్.ఎ.) శ్రీ కె.ఎ స్వామి(భోగాపురం సమితి అధ్యక్షుడు) శ్రీపీ వి.పి.రాజు, శ్రీపీ.ఎల్.పి.రాజు మాట్లాడారు. తరువాత విశాఖ జిల్లా కలెక్టరు శ్రీ జయధారతరెడ్డి ఎలిమెంటరీ స్కూలు భవనానికి, మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీకి ప్రారంభోత్సవం చేసి 132 మందికి 81వేల రూపాయల చేరకు ఋణాలను పంపిణీ చేశారు.

ఖమ్మంలో క్విక్ మెయిల్ సర్వీసు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, సెప్టెంబరు 16— ఖమ్మంలో క్విక్ మెయిల్ సర్వీసుకు మొన్నసాయంత్రం జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. సదాశివరావు ప్రారంభోత్సవం చేశారు.

సభకు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ ఎం. గోపాలాచార్యులు అధ్యక్షత వహించారు. ప్రధాన అతిథిగా జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ పాల్గొన్నారు.

ఖమ్మం పోస్టు ఆఫీసుల సూపరింటెండెంటు శ్రీ టి. ఎస్. శాస్త్రి అతిథులకు స్వాగతం చెబుతూ క్విక్ మెయిల్ సర్వీసు వల్ల ప్రయోజనాలను వివరించారు. శ్రీ ప్రేమానందం వందన సమర్పణ చేశారు.

పోలవరం కళాశాల మరమ్మతులకై విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 16— విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రాణాంతకంగా తయారయి, శిథిలావస్థలో పోలవరం జూనియర్ కాలేజి భవనాలు వున్నాయి. వాటిని వెంటనే బాగు చేయించాలి, లేదా కొత్త భవనాలను నిర్మించాలని కోరుతూ రాష్ట్ర గిరిజన సంక్షేమ సంఘ మండలి సభ్యులు శ్రీ ఏదం సూర్యనారాయణమూర్తి విద్యాశాఖ మంత్రికి ఇటీవల విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

స్టేట్‌బ్యాంకి జనతా డిపాజిట్ పథకం

విజయనగరంలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, సెప్టెంబరు 16—స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియావారు నిర్వహిస్తున్న జనతా డిపాజిట్ పథకానికి అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ ఏ. వి. జవహరి మొన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బలహీన వర్గాలకు తోడ్పడే విధంగా బ్యాంకింగ్ వ్యవస్థను రూపొందించవలసిన అవశ్యకత కలదని అన్నారు.

సభకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ బి. గోపాలరావు అధ్యక్షత వహించారు.

సభాప్రారంభంలో బ్రాంచి మేనేజర్ శ్రీ ఆర్. మనవాళ్ళద్యు స్వాగతం చెబుతూ ఈ పథకం లక్ష్యాల గురించి వివరించారు. ఏజెంటు శ్రీకె.పాండురంగారావు, శ్రీ ఎం. రామానుజం ప్రభృతులు ప్రసంగించారు.

బొబ్బిలిలో కవికి సన్మానం

బొబ్బిలి, సెప్టెంబరు 16— ఇటీవల ఇక్కడ శ్రీ చేపూరి ఆచార్యకు స్థానిక స్వర్ణకార సంఘంవారు సన్మానించారు. సభకు శ్రీ వంగవంటు లక్ష్మణాచార్యులు అధ్యక్షత వహించారు. మునిసిపల్ కౌన్సిలర్ వైస్-చైర్మన్ శ్రీ గంధి బుచ్చిరాజు బంగారు మకరపండలాలను కవిగారి చేతికి అలంకరించి అర్థనూటపదహార్లను బహూకరించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర నాట్యమండలివారు కవిగారిని కొప్పు హారాన్ని, పట్టుశాలువాను సమర్పించారు.

కవిగారి కవితారీతిని వివరిస్తూ శ్రీయుతులు ఎం. రఘువర్మ, కోదూరు శ్రీరామమూర్తి, చంద్రమౌళి, పేడి గోపాలస్వామి, ఎస్. వీరభద్రం ప్రసంగించారు. శ్రీలతులు వీరాచార్యులు, శ్రీ పెట్ల వెంకటేశం ప్రశంసా పద్యాలను చదివారు.

కమిటీ తరపున శ్రీ పెట్ల నరసింహాచార్య కృతజ్ఞతాభినందనలు తెలపగా, శ్రీ శింహాద్రి కామేశ్వరరావు వందన సమర్పణలో నాటి సభ జయప్రదంగా ముగిసినది.

శ్రీ బయన వీరరాఘవరావు బహుముఖ సేవలు

సన్మాన సభలో మంత్రి శ్రీ శ్రీరామమూర్తి ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 15— సచ్ఛీలుడు, దయాధర్మపరుడు, ప్రజాసేవా పరాయణుడు అయిన శ్రీ బయన వీరరాఘవరావుకు తమ సమక్షంలో సన్మానం జరగడం తమకు అత్యంత ఆనందాన్ని కలిగిస్తున్నదని హరిజన, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆర్య వైశ్య కళ్యాణ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య యువజన సంఘాల సమాఖ్య ప్రథమ వార్షికోత్సవాహ్వాన సంఘం వారు నేటి సాయంత్రం కన్నుల పండువుగా ఏర్పాటుచేసిన ఈ సన్మాన కార్యక్రమానికి మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అధ్యక్షత వహిస్తూ శ్రీ వీరరాఘవరావు బహుముఖ సేవలను ప్రశంసించారు.

సన్మాన మహోత్సవానికి శాసనమండలి సభ్యుడు, ఆర్య వైశ్య మహాసభ ఆర్యక్షుడు అయిన శ్రీ కొణిజేటి రోశయ్య ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వీరరాఘవరావు చేసిన సేవలను కొనియాడి, ప్రజలలోని అన్ని వర్గాలలో అయన పట్ల వున్న ప్రేమ, గౌరవాభిమానాలకు ఈ సన్మానం ఒక నిదర్శనమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అభివృద్ధి మండలి అధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ కొప్పరపు సుబ్బారావు ఈ సభలో శ్రీ వీరరాఘవరావుకు సభ తరపున "సర్దార్" బిరుదు నిచ్చి, బిరుదు లభించిన ఒక పంచెన్ని ఆయనకుబహూకరించారు.

శ్రీ వీరరాఘవరావు ప్రజాసేవలను ప్రస్తుతిస్తూ, శ్రీయుతులు పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, జూటూరు వేమయ్య, తుర్లపాటి కుటుంబరావు, మారం శివరామకోటి, కొప్పురావూరి సత్యనారాయణ, ఘంటసాల మాణిక్యాలరావు, కర్నాటి లక్ష్మీనరసయ్య ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత అహ్వాన సంఘాధ్యక్షులు, సన్మానకర్త శ్రీ కూరపాటి కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ కొణిజేటి కన్నయ్య సన్మానపత్రం సమర్పించారు. శ్రీ నేరెళ్ళ రఘునాథరావు వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 15— గుంటూరుజిల్లా నరసాపల్లి గ్రామంలో గత 12 వ తేదీ రాత్రి కోట శ్రీనివాసరావు అనే వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసి, అతను అక్రమంగా పెట్టుకున్న 100 డిటోనేటర్లను, నాలుగు రీల్సు-లైమాను స్వాధీనంచేసుకున్నట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందింది.

సంతాన హాస్పిటల్

డా॥ కె. ఎస్. సైని

యం.ఎ.యం.యస్. (పంజాబ్)

శ్రీ. పుదుపుల పంథత్వంలో నిపుణులు

దేశమంతటా మా సలహాలను పాటించిన వేలాది మంది దంపతులకు సంతానప్రాప్తి కలిగింది. శ్రీలను పరీక్షించుటలో లేడీడాక్టరు చంపాసైని ఎమ్.ఏ.ఎమ్.ఎస్. (పంజాబ్) మరియు నర్సులు వీరికి సహాయపడెదరు. మీ స్వంత నగరములో మిమ్ములను సంప్రదించుటద్వారా ఈ అవకాశాన్ని వినియోగించుకొనగలరు.

కార్యక్రమము:

హైదరాబాద్‌లో

శాయి శ్రీనివాస నిలయం, హబ్సిగూడ, సికింద్రాబాద్, ఉప్పల్‌రోడ్, సర్వే ఆఫ్ ఇండియా లేదా ఎన్.జి.ఆర్.ఐ. కాలనీకి వెళ్ళే మార్గములో బస్సురూట్లు: నెం. 18 సికింద్రాబాద్‌నుండి నెం. 92 కోఠీ నుండి ఆర్.ఆర్. లాన్స్.

21-9-75 నుండి 26-9-75 వరకు
8-11-75 నుండి 13-11-75 వరకు

రాజమండ్రిలో

సంతాన్ హాస్పిటల్, ఇంటి నెం. 12-గాంధీపురం. నెం. 1. పోస్టాఫీసువద్ద, రాజమండ్రి-3.

8-10-75 నుండి 13-10-75 వరకు
25-11-75 నుండి 30-11-75 వరకు

విజయవాడలో

శ్రీ రాజ రాజేశ్వరి నిలయం, పోస్టాఫీసు రోడ్, పటేల్‌స్టేట్లా శ్రీల కళాశాల ఎదుట, విజయవాడ-3.

30-9-75 నుండి 8-10-75 వరకు
17-11-75 నుండి 21-11-75 వరకు

ఢిల్లీలో

(హెడ్డాఫీసు)

20-B, ప్రహ్లాద్‌హౌర్కెట్, కరోల్‌బాగ్, న్యూఢిల్లీ -5 ఫోన్ : 565152.

12-9-75 నుండి 18-9-75 వరకు
27-10-75 నుండి 5-11-75 వరకు

విశాఖపట్నంలో

వెంకట పద్మానిలయం, అబిడ్‌నగర్, ఆక్సాయిపారెలం బ్రిడ్జివద్దగర, విశాఖపట్నం-4.

17-10-75 నుండి 24-10-75 వరకు
4-11-75 నుండి 11-12-75 వరకు

పని వేళలు: ఉ॥ గం. 10-00ల నుండి సా॥ గం. 4-00ల వరకు

సంవత్సర మంతటా అన్ని కేంద్రాలకు పర్యటన చేస్తారు.

Parvin India

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

శ్రీ కేశవ ఫైనాన్సు కార్పొరేషను
రిజిష్టరు నెం. 3925 మాచర్ల.
మా కార్పొరేషన్ ప్రథమ డ్రా ది. 9-10-75 గురువారం జరుగును. సభ్యులందరికి తెలియపరచటమైనది.

ఇట్లు,
ఫర్ కేశవ ఫైనాన్సు కార్పొరేషన్,
సొల్లేటి వెంకట సుబ్బయ్య,
మేనేజింగ్ పార్టనరు.

టెండరు ప్రకటన

గ్రామ పంచాయతీ కార్యాలయము
కాకుమాను
ఆర్.ఓ.సి. నెం. 152/75

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా కాకుమాను గ్రామ పంచాయతీ హద్దులలో సుమారు రు. 63 000/— లు విలువగల రోడ్లు మరియు గళ్ళీలను గ్రావెలులో నిర్వహించుటకు ది. 29-9-75 సోమవారం సాయంకాలము గం. 4-00 ల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయములో ఈ పంచాయతీ రిజిష్టరు కంట్రాక్టుదారులనుండి పంచాయతీ కార్యనిర్వాహణాధికారిగారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదే రోజు వచ్చిన కాంట్రాక్టుదారుల ఎదుట గం. 4-30 లకు టెండరు దరఖాస్తు సీళ్ళు తీయబడును. ఎస్టిమేటు విలువపై నూటికి రు. 5/- లు చొప్పున ధరావతు చెల్లించి మాత్రమే టెండరు దరఖాస్తుచేయవలెను. టెండరు ఫారములు మరి ఇతర వివరములు కార్యాలయము పనిచేయు దినములందు, పనివేళలందు పొందవచ్చును.

(సం) వి. నాగేశ్వరరావు, బి.ఏ.,
కార్యనిర్వహణాధికారి,
తేది 15-9-1975 కాకుమాను.

పశ్చిమగోదావరి ఏజెన్సీలో పొగాకు మిర్చినారు ధ్వంసం

—అధిక వర్షాలకు నువ్వు పంట నేలపాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొయ్యలగూడెం, సెప్టెంబరు-16— ఇప్పటికి 17 రోజులనుంచి ఇక్కడ వరుసగా వర్షాలు కురుస్తున్నాయి.

అధిక వర్షాలవలన పశ్చిమగోదావరి ఏజన్సీ ప్రాంతంలో "నువ్వు"పంట నేలపాలైపోయినది.

ముఖ్యంగా దొరపొగాకు, నాటుపొగాకు మిర్చినారుమళ్ల అధిక వర్షాలకు పాడైపోయాయి.

అధికవర్షాలవల్ల పశువులకు కూడా చాలా ఇబ్బంది కలుగుతున్నది.

పేద ప్రజలకు కూలి నాలి దొరకక నానా బాధలు పడుతున్నారు.

వరదబాధితులకు సహాయం

కొయ్యలగూడెం, సెప్టెంబరు 15— పశ్చిమగోదావరిజిల్లా గవర్నరం సమితి అప్పర్ ప్రైమరీ పాఠశాల నెహ్రూ బాలానంద సంఘం అధ్వర్యాన హెడ్మాస్టరు శ్రీ ఈశంకి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన ఇటీవల సభ జరిగినది.

సర్వశ్రీ తానింకి వెంకటరత్నం, కె. వి. రమణరావు, బి. మల్లేశ్వరరావు, శ్రీమతి వి. రత్నమ్మ మాటాడారు.

వరద బాధితుల సహాయార్థం నెహ్రూ బాలానంద సంఘం సభ్యులు ఉపాధ్యాయులు కొంత నిధిని వసూలుచేసి పంపడానికి నిర్ణయించారు.

జగిత్యాలలో వాటర్ టెక్నాలజి లేబరేటరీ ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 16—పోచంపాడు ప్రాజెక్టు ఆయకట్టు క్రిందగల రైతుల ప్రయోజనార్థం కరీంనగరం జిల్లా జగిత్యాలలో వాటరు టెక్నాలజి లేబరేటరీని నెలకొల్పుతారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ సమాచారం ప్రకారం ప్రస్తుతం వున్న భూసార పరీక్షా కేంద్రాలు రైతులకు భూమి నేద్యార్థతకు సంబంధించిన సమాచారం మాత్రమే ఇస్తున్నవి. భూమి స్వరూప స్వభావాలు, మరుగునీటి పారుదల అవకాశాలు తదితర వివరాలు ఇవ్వలేకపోతున్నాయి.

అవసరమైన ఇతర సమాచారాన్ని సేకరించడానికి ప్రతి 20 హెక్టార్ల భూమికి పోచంపాడు ప్రాజెక్టు ఆయకట్టు సమీపాలు రీసుకొనవలసిన ప్రయత్నాలు జరిగినాయి. అయితే ఆయకట్టు ప్రాంతం అభివృద్ధికి పెట్టుబడి పెరుగుతున్న ప్రపంచ బ్యాంకి సేకరించిన సమాచారం చాలదని చెప్పినందువల్ల ప్రయోగశాలను నెలకొల్పుతున్నారు.

తణుకులో ఇన్సూరెన్సు ఏజంటుకు సన్మానం

తణుకు, సెప్టెంబరు 16 — గత 20 ఏండ్లనా ఇన్సూరెన్సు ఏజంటుగా కృషి చేసిన శ్రీ మానేపల్లి శేషయ్యను ఇన్సూరెన్సునిబ్బంది ఇటీవల ఘనంగా సన్మానం చేశారు.

సభకు ఇన్సూరెన్సు బ్రాంచి మేనేజరు శ్రీ గర్రే సత్యనారాయణగుప్తా అధ్యక్షత వహించారు. డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ బాదా విశ్వేశ్వరరావు, శ్రీ కె.వి.ఎస్. ఆచారి, న్యాయవాది శ్రీపతి యర్రమల్లి భానుమతి, శ్రీ చామని వెంకటరామయ్య శ్రీ శేషయ్య ఇన్సూరెన్సు పితామహుడని అభివర్ణించారు.

రైతు సోదరులారా

పుష్కలమైన పంటలకు, అధిక లాభాలకు

"స్విఫ్ట్‌వారి బాక్టీరియల్ కల్చర్స్: అజోటోబాక్టర్ (Azotobacter)
రైజోబాక్టర్ (Rhizobacter)

మైక్రో న్యూట్రియంట్స్: నుట్రిమిన్ 8 (Nutr min 8)
నుట్రిమిన్16 (Nutrimin16)"వాడండి.

తయారు చేయువారు: స్విఫ్ట్ అగ్రో కెమికల్స్ & న్యూట్రియంట్స్ ప్రై. లి., చికల్తానా, ఔరంగాబాద్.

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు:
దేవి దయాల్(సేల్స్) లిమిటెడ్, రేరోడ్, బొంబాయి.

శాఖలు: క్వామర్‌మేన్షన్, 5-9-164 చాపెల్‌రోడ్, మెథోడిస్ట్‌చర్చ్ ఎదురుగా, హైదరాబాద్ * 27-10-32, అట్ట రత్తయ్యస్ట్రీట్, గవర్నరుపేట, విజయవాడ, 520002 * లక్ష్మినివాస్, హౌస్ నెం. 45/98, నర సింహారెడ్డి కాలనీ, రైల్వేస్టేషన్ దగ్గర, కర్నూలు.

డిస్ట్రిబ్యూటర్లు:- మహాలక్ష్మి అగ్రో సర్వీసెస్, 26-1-90 ఓల్డ్ క్లబ్‌రోడ్, కొత్తపేట, గుంటూర

విపణివీధి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, సెప్టెంబరు 16—

బంగారం స్టాండర్డ్	541-00
వెండి (.996)	1248-00
(.916)	1234-00

మద్రాసు, సెప్టెంబరు 16—

బంగారంస్టాండర్డు పదిగ్రాములు	557-00
వెండి కిలో	1280-00
పది గ్రాములు	12-90

బెల్లం

అనకాపల్లిలో ఒకటవ రకం	283-00
మూడవ రకం	262-00

ధాన్యం

విజయవాడ, సెప్టెంబరు 16—

నెంబర్లు	124-00
అక్కుళ్ళు	108-00
బియ్యం నెంబర్లు	215-00
అక్కుళ్ళు	180-00

బందరు, సెప్టెంబరు 16—

నెంబర్లు ధాన్యం	120-00
అక్కుళ్ళు ధాన్యం	105-00

అపరాలు

మినుములు క్వింటాల్	255-00
పెసలు	205-00
పెసలు	184-00
కందులు	160-00
ధనియాలు	355-00

నూనెలు

వేరుసెనగ నూనె	756-00

కరోలినా టెన్నిస్ పోటీలు

సింగిల్స్ ఛాంపియన్ షిప్ విజయ్ అమృతరాజ్ కైవసం

చార్లోట్(ఉత్తర కరోలినా), సెప్టెంబర్ 16— కరోలినాస్ ఇంటర్నేషనల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌ను భారతీయ ఆటగాడు విజయ్ అమృతరాజ్ గెలుచుకున్నాడు.

అయన రుమేనియా ఆటగాడు ఇలీసస్టానేను 3-6, 7-5, 6-4 లేదారో ఓడించాడు.

మహిళల సింగిల్స్ పోటీలో అస్ట్రేలియాకు చెందిన ఎవాకె గూలాగాంగ్‌సు చెకోస్లోవాకియాకు చెందిన మార్టినా వ్రాటిలోవా ఓడించాడు.

కడచిన శనివారంనాడు టోర్నమెంట్లోను విజయ అమృతరాజ్ ఓడించాడు.

ఇండియాలో బంగ్లా ఫుట్‌బాల్ జట్టు పర్యటన

హైదరాబాద్, సెప్టెంబరు 16—బంగ్లాదేశ్ ఫుట్‌బాల్ జట్టు అక్టోబరు మొదటి వారంలో ఇండియా పర్యటిస్తుంది. 11వ తేదీన ఉస్మానియా యూనివర్శిటీ జట్టుతో ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడతారు.

శ్రీలంక వైమానికదళం క్రికెట్ జట్టు పర్యటన

శ్రీలంక వైమానిక దళానికి చెందిన క్రికెట్ జట్టు ఇండియాలో పర్యటించనున్నది. ఈ జట్టు బెంగుళూరు, హైదరాబాద్, మద్రాసు నగరాలలో ఆడగలదని శ్రీలంక జట్టు కెప్టెన్ వీరరత్న తెలియచేశారు.

ఇందులో ప్రముఖులైన క్రికెటర్లు ఉన్నారు. ఈ జట్టు సెప్టెంబరు 17, 18 తేదీలలో భారత వైమానికదళం జట్టుతో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది.

షూటింగ్‌లో చైనీస్ మహిళల ప్రతిభ

టోక్యో, సెప్టెంబరు 16— మహిళల పిస్టల్ పోటీలలో ఇద్దరు చైనీస్ మహిళలు ప్రపంచ రికార్డులను అధిగమించినట్టు పీకింగ్ రేడియో పేర్కొన్నది.

ఇటాలియన్ పర్వతారోహకుల బృందం గల్లంతు

బ్రెంటూ (ఇటలీ), సెప్టెంబరు 16— ఇటాలియన్ పర్వతారోహక బృందం సభ్యులు గత శనివారం నుంచి కానరావడంలేదు. స్థానిక పర్వతాలలో సంభవించిన మంచు తుపానులో వారు చిక్కుకొని పోయినట్టు భావిస్తున్నారు. వీరి కోసం తీవ్రంగా గాలింపు జరుగుతున్నది.

చిత్తూరులో స్టేట్ బ్యాస్కెట్‌బాల్ పోటీలు

అక్టోబర్ ఆరు నుంచి

గుంటూరు, సెప్టెంబరు 16— చిత్తూరు జిల్లా బ్యాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యాన 22వ ఆంధ్ర స్టేట్ బ్యాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు అక్టోబర్ ఆరు నుంచి 10 వ తేదీవరకు జరుగుతాయని ఆ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ వై. వెంకటేశ్వరరావు తెలియచేస్తున్నారు.

పురుషులు, స్త్రీలు, స్కూల్ విద్యార్థులకు జరిగే ఈ పోటీలు ఫ్లడ్‌లైట్స్ క్రింద లీగ్ కమ్ నాకౌట్ ప్రాతిపదికపై జరుగుతాయి.

ఈ పోటీలలో పాల్గొనే వారందరికి ఉచితంగా భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. దక్షిణ మండలం, జాతీయ పోటీలలో పాల్గొనే జట్టులను ఎన్నిక చేశారు.

ఈ పోటీలలో పాల్గొనేవారు తమ దరఖాస్తులను అక్టోబర్ మూడవ తేదీలోగా ఈ క్రింది చిరునామాకు పంపాలి. గౌరవ కార్యదర్శి, ఎ. ఎస్. బి. ఎ. 3/10 బ్రాడీపేట, గుంటూరు-522002.

"దక్షిణ భారతశ్రీ" పోటీకి అభ్యర్థుల ఎన్నిక

విజయవాడ, సెప్టెంబరు 16— వచ్చే నెల నాలుగు, అయిదవ తేదీలలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన దావణగిరిలో జరిగే "దక్షిణ భారతశ్రీ" శరీర సౌష్టవం పోటీలకు పంపే రాష్ట్ర పోటీదారుల ఎన్నిక వచ్చేనెల ఒకటవ తేదీన విజయవాడ మునిసిపల్ స్టేడియంలో జరుగుతుంది.

గామీణ ప్రాంతాలకు టెలివిజన్ ప్రసారాల కొనసాగింపు

రాయపూర్, సెప్టెంబరు 16— అన్ని రాష్ట్రాలలోను గ్రామీణ ప్రాంతాలకు టెలివిజన్ ప్రసారాలను ప్రస్తుత ప్రయోగాత్మక దశ ముగిసిన పిమ్మట కూడా సాగిస్తామని కేంద్ర సమాచార, ప్రసార శాఖల సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న ఇక్కడ ప్రకటించారు.

రాష్ట్రప్రభుత్వంచే రొట్టె గరిష్ఠ ధర నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 16— 400 గ్రాముల మేలి రకం రొట్టె గరిష్ఠ ధరను 1.20 లుగా నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు గజెట్‌లో ప్రకటించింది. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించారన్న అనుమానం కలిగేటట్టయితే అట్టి భవనాలను, ఆవరణలను వివిధ హోదాల అధికారులు సోదాచేసి సామాగ్రిని, రికార్డులను స్వాధీనపర్చుకునే అధికారం ఈ ఉత్తర్వుల ప్రకారం వుంటుంది.

ఆకాశవాణి

గురువారం, సెప్టెంబరు 18

విజయవాడ

ఉ॥ 8-20 అన్నవరపు నాగభూషణం: నాదస్వరం. మ॥ 12-05 వింజమూరి లక్ష్మీ గాత్రం. సా॥ 6-30 జి. పూర్ణచంద్రరావు స్వీయకవిత. 7-15 అరటిసాగు: శివ భాగం నిర్వహణ: ఇ. వి. ప్రసాదరావు. 7-45 ఆనందం అందుబాటులో ఉంటా అంటె రావకం. 8-15 సేవానిరతిని మంచే అహంభావం కొండముది శ్రీరామ చంద్రమూర్తి: ఆంగ్ల ప్రసంగం. 8-30 కళాపూర్ణోదయం-కల్పనా విశిష్టత: డాక్టర్ జి. వి. కృష్ణారావు ప్రసంగం. "గల్పిక: వి. సత్యవతి" ఆకొండి వెంకటరత్నం స్వీయకవిత.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6-40 సూర్ కిముకాళి: సిహెచ్. గణపతిశాస్త్రి. 7-45 ప్రపంచం సీతారాం పేణువు. మ॥ 1.10 చిత్రసీమ. సా॥5-30 ఎం. సీతారామనుజాచారి: గాత్రం. 7-15 చెరకు లోటల్లో ఇడచుట్టు: పరిశయం. 7-45 చిత్రసీమ. 8-00 కన్ను, ముక్కు, గొంతు వ్యాధులు: పరిశయం. 8-15 లలితసంగీతం: కె. ప్రియంవద.

హైదరాబాద్—బి

ఉ॥ 9-00 దోండుశాస్త్రి కుష్టాపూర్ కర్: గాత్రం. సా॥ 8-35 ఎం.బి.మాథుర్ సంధ్యాముఖర్జీ. మహమ్మద్ యాకూబ్.

యువవాణి : ఉ॥ 7-05 కె. పార్వతి: వయొలిన్. 7-50 మన సంస్కృతి పరంపర: ఎ. జయశ్రీ సావిత్రి: ప్రసంగం. 8-25 "పెల్లల్‌నెట్": షేక్స్‌పియర్ ఆంగ్లనాటకం: సమర్పణ: ఎం. రామకృష్ణ. 7-05 పెద్ద కొండారం గ్రామస్థులు సమర్పించు కదంబ కార్యక్రమం.

విశాఖపట్టణం

ఉ॥ 7-30 టి. ఆర్. మహాలింగం: వేణువు. మ॥ 12-05 మధుమంజరి. సా॥ 7-45 శ్రోతలుకోరిన పాటలు. 8-15 "మరోదారి లేదు" నాటిక: రచన: శ్రీసాయి.

కడప

ఉ॥ 7-45 పురందరదాసు కృతులు: పాడినవారు ఎం. ఎల్. వసంతకుమారి. మ॥ 12-05 ఎం. సరోజ: గాత్రం. 1-10 చిత్రజగతు. సా॥ 7-15 పలమనేరు వ్యవసాయవిపణి. అభివృద్ధి: రూపకం ఇ. ఎల్. నారాయణ. 7-45 మధుర స్మృతులు.

మద్రాస్—ఎ

ఉ॥ 6-30 శెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్: గాత్రం. 8-20 గోమతీ రామనుబ్రహ్మణ్యం: గాత్రం, చిత్తూర్ గోపాలకృష్ణన్: వయొలిన్. పాల్గాట్ ఆర్. హరిహరన్: మృదంగం. మ॥ 2-30 లలితా కళ్యాణసుందరమ్: వీణ. సా॥ 5-10 ఎస్. రాజలక్ష్మి: వయొలిన్.

మద్రాసు—బి

మ॥ 1-05 పాశ్చాత్యసంగీతం. 1-30 అనిలి సెంట్: శ్రీమతి ఎ. సి. కృష్ణారావు ప్రసంగం, సా॥ 6-00 పాశ్చాత్యసంగీతం



CALLING ALL ENFIELD
MOTOR CYCLE OWNERS
ENFIELD FREE SERVICE CAMPAIGN
From 15th to 17th Sept. 1975.
In Collaboration With
ENFIELD INDIA LIMITED
and other Ancillary Suppliers offer you
FREE CHECK-UP SERVICES
Rush up and pick your Free Service Card or Phones 74060 & 73498
FOR ADVANCE BOOKING AT:
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
బందరురోడ్డు, లబ్బీపేట, విజయవాడ - 10.

ప్రగతి సచిత్ర వార పత్రిక తేదీ 19-9-75 & 26-9-75 సంచికలలో "దేవుడే దిగివస్తే" వెండితెర నవల రెండు భాగాలుగా ప్రచురించబడును.





యువతీ యువకులకు
పెద్దవారికి పిల్లలకు
దుస్తులు చెప్పులు 66% పన్నురాయితీతో మా షోరూంలలో దొరుకును
ఫ్రెండ్స్ షూ కంపెనీ



Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawa da-10.
Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.